తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
బుధవారం
24 డిసెంబర్ 2025
పేజీలు : 8

## నాణ్యత లోపం వల్లే అడవిసోమనపల్లి
# చెక్ డ్యామ్ కూలింది..!
### చెక్ డ్యామ్ పరిశీలించిన మంత్రి శ్రీధర్ బాబు



**మంథని, (జనంసాక్షి) :** మంథని మండలం అడవి సోమనపల్లి మానేరు వాగు పై నిర్మాణం చేపట్టిన చెక్ డ్యామ్ కూలిపోవడంపై పూర్తిస్థాయిలో విజిలెన్స్ విచారణ జరిపిస్తామని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. పెద్దపెల్లి జిల్లా మంథని మండలం అడవి సోమనపల్లి గ్రామ శివారులో మానేరు వాగు పై గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో నిర్మాణం చేపట్టిన చెక్ డ్యామ్ వారం రోజుల క్రితం కూలిపోయింది. మంగళవారం మంత్రి శ్రీధర్ బాబు చెక్ డ్యామ్ ను, అధికారులు, గ్రామస్తులతో కలిసి పరిశీలించారు. నాణ్యత లోపంతో చెక్ డ్యామ్ లో నిర్మాణాన్ని గత ప్రభుత్వం రైతులకు ఎలాంటి ప్రయోజనాలు లేకపోయినా కమిషన్ల కోసం అశాస్త్రీయంగా నిర్మాణం చేపట్టారని పేర్కొన్నారు. నాణ్యత లేకుండా నిర్మాణం చేసిన చెక్ డ్యామ్ కూలిపోయిన విషయంలో విజిలెన్స్ విచారణ చేపడతామని పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మాణం చేపట్టిన అన్ని చెక్ డ్యామ్ లపై, అసలు మిగతా 3లో



## 6 కోట్ల రూపాయలతో సుల్తానాబాద్ పట్టణ,రోడ్ల అభివృద్ధి!

- సెంట్రల్ లైటింగ్ ,ఐలాండ్స్ తో సుల్తానాబాద్ పట్టణాన్ని,సుందరంగా తీర్చిదిద్దాం!
- రెండుసార్లు అధికారంలో ఉన్న బి ఆర్ఎస్ పాలనలో మండలం అభివృద్ధి శూన్యం
- హైదరాబాద్ ను తలపించేలా రోడ్ల నిర్మాణం అభివృద్ధి!
- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

**సుల్తానాబాద్,డిసెంబర్ 23(జనంసాక్షి) :** మండల కేంద్రాన్ని ఆరు కోట్ల రూపాయల నిధులు వెచ్చించి అద్భుత నగరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం నుండి తహసిల్దార్ కార్యాలయం మీదుగా గట్టేపల్లి చౌరస్తా వరకు డబుల్ రోడ్డు నిర్మాణంతో పాటు సెంటర్ లైటింగ్ రెండు చోట్ల ఐలాండ్స్ కోటి రూపాయలతో, నిర్మాణం చేపట్టి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు నిధులు వెచ్చించినట్లు తెలిపారు. నూతనంగా నిర్మాణం చేపడుతున్న రోడ్డును స్థానిక నేతలతో కలిసి పరిశీలించారు. రెండు చోట్ల అంబేద్కర్ కూడలి, ఎంపీడీవో కార్యాలయ కూడలి వద్ద,ఐలాండ్స్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మిగతా 6లో

## ట్రాక్టర్ ట్రాలీ ఢీకొని యువకుడు మృతి

- ట్రాక్టర్ ను రోడ్డుపై నిర్లక్ష్యంతో నిలపడంతోనే ప్రమాదం



**పెద్దపల్లి,డిసెంబర్ 23(జనంసాక్షి) :** పెద్దపల్లి నుండి మంథని వెళ్ళే ఫ్లైఓవర్ వద్ద సోమవారం ఉదయం రామగుండం డివిజన్ న్యూ మారేడుపాక కు చెందిన యువకుడు సుంకరి రాంబాబు (28) ఆగి ఉన్న ట్రాక్టర్ ను ఢీ కొట్టి మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే మంచిర్యాల జిల్లా కన్నెపెల్లి కి చెందిన తోట రాజేందర్ అనే వ్యక్తి తన ట్రాక్టర్ ట్రాలీ తో నిర్లక్ష్యంగా రోడ్డుపై నిలిపి ఉంచగా న్యూ మారేడుపాక కు చెందిన రాంబాబు పెద్దపల్లి నుండి బైకుపై ఇంటికి తిరిగి వెళుతుండగా ట్రాక్టర్ ట్రాలీ నీ ఢీకొనగా తలకు తీవ్ర గాయాలు అవడంతో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స అందించిన అనంతరం కరీంనగర్ తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు మృతుడి తండ్రి లక్ష్మీనారాయణ ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## మాదక ద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు

- అదనపు కలెక్టర్ డి.వేణు
- డ్రగ్స్ నష్టాల పై విస్తృత ప్రచారం కల్పించాలి
- మాదక ద్రవ్యాల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించిన అదనపు కలెక్టర్

**పెద్దపల్లి,డిసెంబర్ 23(జనంసాక్షి) :** జిల్లాలో మాదక ద్రవ్యాలు, డ్రగ్స్ నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యల పై సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని నిర్వహించారు.అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ,లి చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బ తింటుందని, ఆలోచనా విధానం, ఆలోచనా శక్తి నశిస్తాయని అన్నారు. భావితరాలు మాదక ద్రవ్యాల పట్ల ఆకర్షితులు కాకుండా వారికి సమాజంలో మంచి, చెడు తెలియ జేయాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు.జిల్లాలోని రెసిడెన్షియల్ విద్యాసంస్థలు, హాస్టల్స్ (ప్రభుత్వ, ప్రైవేట్) లలో విద్యార్థుల అలవాట్లను పర్యవేక్షించాలని, విద్యా సంస్థల పరిసర ప్రాంతాలలో ఎక్కడ డ్రగ్స్, మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాలు రాకుండా చూసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.జిల్లాలో ఉన్న కస్తూర్బా గాంధీ విద్యాలయాలు, మోడల్ పాఠశాలలు, వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో డ్రగ్స్, మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాల పై వైద్య అధికారులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. డ్రగ్స్ వల్ల కలిగే విపరీత పరిణామాలపై అవగాహన వివరిస్తూనే సమాంతరంగా వాటి నియంత్రణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని, మాదక ద్రవ్యాల రవాణా, సాగు, వినియోగం నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు.మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సిలింగ్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలనీ వైద్యారోగ్య శాఖ అధికారులకు సూచించారు. అటవీ శాఖ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములు పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి బి.ప్రకాష్ ,ఎక్సైజ్ సూపరిండెంట్ మహిపాల్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## మల్లాపూర్ రోడ్ గుంతలు పూడ్చిన సర్పంచ్ పద్మా నరసయ్య



**మల్లాపూర్ డిసెంబర్3 (జనంసాక్షి)**గుండంపల్లి నూతన సర్పంచ్ దప్పుల పద్మా నరసయ్య మండల కేంద్రానికి వెళ్లే రోడ్డు గుంతల మయంగా ఉందని మొదటి పనిగా ఆ గుంతలు పూడ్చడం జరిగింది ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నారాయణరెడ్డి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు ఎలాల జలపతి రెడ్డి, ఏఎంసీ చైర్మన్ పుష్పలత నర్సయ్య , శ్రీనివాస్, సోమయ్య, నత్తిరామ్, మాజీ సర్పంచ్ లక్ష్మారెడ్డి, నాసం తిరుపతి, గంగాధర్, విజయ్ అంజయ్య నరేష్ రాములు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్తంభంపల్లి బ్రిడ్జి పనులు వెంటనే పునరుద్ధరించాలి

### సీపీఐ(ఎం) మండల శాఖ డిమాండ్



**బోయిన్ పల్లి, డిసెంబర్ 23 (జనం సాక్షి)**రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్ పల్లి మండలం స్తంభంపల్లి గ్రామ సమీపంలోని గంజివాగు మధ్యలో ఆగిపోయిన బ్రిడ్జి నిర్మాణ పనులను వెంటనే పునరుద్ధరించాలి అని రోడ్డుపై బైఠాయించి సీపీఐ(ఎం) పార్టీ మండల శాఖ డిమాండ్ చేసింది.కాంట్రాక్టర్ చేసిన తప్పిదాల కారణంగా సామాన్య ప్రజలు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దీనిపై ప్రభుత్వం, అలాగే సంబంధిత రెండు నియోజకవర్గాల ఎమ్మెల్యేలు స్పందించకపోవడం అన్యాయమని సీపీఐ(ఎం) పార్టీ మండిపడింది.యుద్ధ ప్రాతిపదికన బ్రిడ్జి పనులు ప్రారంభించకపోతే పెద్ద ఎత్తున ప్రజలను సమీకరించి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని సీపీఐ(ఎం) హెచ్చరించింది. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని ప్రయాణికుల ఇబ్బందులను తొలగిస్తూ బ్రిడ్జి నిర్మాణ పనులను పునఃప్రారంభించాలని డిమాండ్ చేసింది.ఈ కార్యక్రమంలో బోయిన్ పల్లి మండల సీపీఐ(ఎం) కన్వీనర్ గురిజాల శ్రీధర్,జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు రామంచా అశోక్,మండల నాయకులు కుడుకల గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.ద

## ఆలూరులో ఘనంగా జాతీయ రైతు దినోత్సవం

**రాయికల్ డిసెంబర్ 23(జనం సాక్షి):**రాయికల్ మండలం ఆలూరు గ్రామంలో జాతీయ రైతు దినోత్సవం ఘనంగా జరిగింది. గ్రామంలోని అభ్యుదయ రైతులకు సర్పంచ్ నల్లాల స్వామి సన్మానం చేశారు.ఈ కార్యక్రమం లో జిల్లా రైతు నాయకులు మెక్కొండ రాంరెడ్డి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలి,పట్టేదార్ పాస్ బుక్ ఉన్నవారే రైతులుగా గుర్తించడం సరికాదు వ్యవసాయంలో కూలీలు లేకుండా పంట తీయడం అసాధ్యం రైతులకు, వ్యవసాయ అనుబంధ రంగాల్లో ఉన్నవారందరికి రైతు భీమా వర్తింప చేయాలి. వృత్తికి విరమణ లేని దేశానికి అన్నం పెడుతున్న కర్షకులకు లిఐదు వేల పెన్షన్లి ఇచ్చి రైతుకు గౌరవాన్ని ఇవ్వాలని కోరారు. పెట్టుబడికి ఒకటిన్నర రేట్లు దిగుబడి వచ్చినప్పుడే గిట్టుబాటు అవుతుంది కాని ప్రకృతి ద్వారా నష్టానికి పరిహారం ఇచ్చి ఆదుకోవాలని రైతులు కోరారు. ఈ కార్యక్రమం లో పెకుడ మహేష్, ఎలిపెద్ది రాజు, నారాయణ, మల్లయ్య,జనార్దన్, మల్లారెడ్డి, చాంద్, రామచంద్రుడు,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబుకు రుణపడి ఉంటాం



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని మండలంలోని మానేరు నదిపై ఆరేంద నుంచి దామెర కుంట వరకు హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం కోసం 203 కోట్లు రూపాయలు మంజూరు చేసిన రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబును ఆరెంధ, మల్లారం, వెంకటాపూర్ కాంగ్రెస్ నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆరింద బ్రిడ్జి నిర్మాణంతో మానేరు చుట్టూ ఉన్న తమ గ్రామాల దశ మారనుందని, ఇందుకు మంత్రి శ్రీధర్ బాబుకు తమ గ్రామాల ప్రజలు ఎల్లప్పుడూ రుణపడి ఉంటారని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మంథని మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదల వెంకన్న, మాజీ సర్పంచ్ నూకల బాలయ్య, ఆరింద ఉప సర్పంచ్ కొమ్మిడి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఊట్ల అనిల్ రెడ్డి, నూకల కమల్ తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రియ ఎరువులపై కేంద్ర ప్రభుత్వ ప్రోత్సాహం ఏది



**రాయికల్ డిసెంబర్ 23(జనం సాక్షి):**రసాయన ఎరువులు,మందు బస్తాల వినియోగం తగ్గించాలని కొరుత పెట్టి కేంద్ర ప్రభుత్వం సేంద్రియ ఎరువుల తయారీపై రైతులకు రాయితీ అందించి ఎందుకు ప్రోత్సహించడం లేదని మాజీమంత్రి జీవన్ రెడ్డి అన్నారు.మంగళవారం జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా రాయికల్ పట్టణంలోని శివాజీ విగ్రహం వద్ద లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శివాజి రైతు గోనె రెడ్డి సంఘం 40 మంది రైతులను శాలువా, మెమొంటో అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ అందరికీ అన్నం పెట్టే రైతన్న దేశానికి వెన్నెముక లాంటివారని పలు రకాల పరిశ్రమలకు ముడి సరుకులను అందిస్తున్నారన్నారు.వస్త్ర పరిశ్రమ మొదలుకొని మందుల పరిశ్రమల వరకు రైతుల భాగస్వామ్యాన్ని వర్ణించలేమన్నారు.ఎండ,వాన,చలి అని తేడా లేకుండా కష్టపడుతున్న కర్షకులను గుర్తించి ప్రభుత్వం అన్ని రంగాల్లో ఆదుకోవాలని అన్నారు.నాడు ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వ్యవసాయానికి ఉచిత విద్యుత్తును అందించి రైతులను ఆదుకున్నారని పేర్కొన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో పప్పు దినుసులు,నూనె గింజలు పండించిన రైతులకు క్వింటాలకు 200 బోనస్ అందించిన మాదిరిగా పెరిగిన ధరలకు అనుగుణంగా నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పప్పు దినుసులు, నూనె గింజలు పండించిన రైతులకు క్వింటాలకు రూ.1000 బోనస్ అందించాలన్నారు. నేడు రైతుల ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య కోతుల బెడదని ఆరుతడి పప్పు దినుసుల పంటను ప్రోత్సహించాలంటే పంటకు నష్టాన్ని కలిగించే కోతుల పునరుత్పత్తి ఆపే ప్రయత్నం చేపడితే సమస్య పరిష్కారం అవుతుందన్నారు. రసాయన ఎరువులు తగ్గించాలన్న కేంద్ర ప్రభుత్వం సేంద్రియ ఎరువుల తయారీకి ఎకరాకు రూ.4 వేలు రాయితీని రైతులకు అందించి ప్రోత్సహించాలన్నారు. ఎరువుల కొనుగోలుకు ఆన్లైన్ బుకింగ్ తో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పాత పద్ధతిలోనే రైతులకు ఎరువులను అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొత్తపెల్లి రంజిత్,శివాజి రైతు గోనె రెడ్డి సంఘం అధ్యక్షులు కుంబాల శ్రీనివాసరెడ్డి,ప్రధాన కార్యదర్శి జిల్లాల మల్లారెడ్డి,కోశాధికారి కడపటి రాజేందర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు జిల్లాల రాజిరెడ్డి,జిల్లాల గంగారెడ్డి,దమ్మ గంగారెడ్డి, లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి అంజిరెడ్డి,సభ్యులు మ్యాకల రమేష్, బత్తిని భూమయ్య,మచ్చ శేఖర్, కొయ్యడి మహిపాల్, దాసరి గంగాధర్, కొమ్ముల ఆది రెడ్డి, బొమ్మకంటి నవీన్,కుర్మ సుదర్శన్,జిల్లాల సూర్యం, రైతు నాయకులు తురగ శ్రీధర్ రెడ్డి,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధిలో సర్పంచులు పోటీపడాలి

**17గామాల్లో బాధ్యతలు స్వీకరించిన సర్పంచులు**

**కొత్త సర్పంచుల రాకతో కళకళలాడిన గ్రామపంచాయతీలు**



**చిగురుమామిడి:డిసెంబర్23( జనంసాక్షి)** సోమవారం మండలంలోని గ్రామాల అభివృద్ధిలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు పోటీ పడాలని,గ్రామాల అభివృద్ధి,ప్రజా సంక్షేమమే ధ్యేయంగా బాధ్యతలు నిర్వర్తించాలని చిగురు మామిడి ఎంపీడీవో విజయ్ కుమార్, తహసీల్దార్ ముద్దుసాని రమేష్ లు పిలుపునిచ్చారు.గ్రామపంచాయతీ ఎన్నికల్లో మండలంలోని 17గ్రామాల్లో గెలుపొందిన సర్పంచ్ లు సోమవారం ఆయా గ్రామపంచాయతీ కార్యాలయలలో బాధ్యతలు స్వీకరించారు.ఆయా గ్రామ ప్రత్యేక అధికారులు నూతనంగా ఎన్నికైన సర్పంచులచే,పాలకవర్గ సభ్యులచే ప్రమాణస్వీకారంను పండుగల నిర్వహించారు.అనంతరం సర్పంచ్ లకు గ్రామ ప్రత్యేక అధికారులు బాధ్యతలు అప్పగించారు.చిగురుమామిడి మండల కేంద్రంలో సర్పంచ్ గా ఆకవరం భవాని,సుందరగిరిలో జంగా శిరీష వెంకట రమణారెడ్డి, సీతారాంపూర్ గోగురి లక్ష్మి మురాహారి రెడ్డి,ఓగులాపూర్ లో గడ్డం రమాదేవి శ్రీనివాస్ రెడ్డి, రేకొండలో అల్లెపు సంపత్,బొమ్మనపల్లిలో కొంకట మౌనిక,ఇందుర్తిలో చింతపూల నరేందర్ పటేల్,చిన్న ముల్కనూరులో సాంబారి భారతమ్మ,రామంచలో ఒంటెల కిషన్ రెడ్డి,ముదిమాణిక్యంలో బోయిని రమేష్,నవాబుపేటలో గూళ్ల రజిత,పీచుపల్లి లో పీచు సత్యనారాయణరెడ్డి,లంబాడి పల్లెలో కాటం సంపత్ రెడ్డి,ఉల్లంపల్లిలో అలువాల శంకర్,గాగిరెడ్డిపల్లిలో సన్నీళ్ల కవిత,గునుకుల పల్లెలో గునుకుల మధుసూదన్ రెడ్డి, కొండాపూర్ లో మార్క రాజ్ కుమార్ గౌడ్ లు బాధ్యతలలు స్వీకరించారు.ప్రమాణ స్వీకారం అనంతరం గ్రామ ప్రత్యేక అధికారులు శాలువాలతో సర్పంచ్ తో పాటు పాలకవర్గాన్ని శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన పాలకవర్గం సభ్యులు మాట్లాడుతూ గ్రామ ప్రజలందరి సహకారంతో,గ్రామా అభివృద్దే ధ్యేయంగా కృషి చేస్తామని, ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు నిరంతరం కృషి చేస్తామని సర్పంచులు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారులు ఎంపీడీవో విజయ్ కుమార్,తహసీల్దార్ రమేష్,మండల పరిషత్ సూపరింటెండెంట్ ఖాజా మోహినుద్దీన్ ,ఎంపీవో బత్తుల కిరణ్ కుమార్,వివిధ శాఖల అధికారులు,గ్రామ పంచాయతీ కార్యదర్శులు,ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## జీవితంపై విరక్తి చెంది ఉరి వేసుకుని యువకుడు ఆత్మహత్య



**గంభీరావుపేట డిసెంబర్ 23 (జనం సాక్షి):**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలింగన్నపేట గ్రామానికి చెందిన పర్శా ధనుష్, తండ్రి ఆంజనేయులు, వయసు 17 సంవత్సరాలు, కులం గొల్ల కురుమ ప్రస్తుతం ఇంటర్ సెకండియర్ చదువుతున్నాడు ఇతడు పుట్టుకతోనే షుగర్ వ్యాధితో మరియు ఫిట్స్ వ్యాధితో బాధపడుతున్నాడు సోమవారం రోజు ఐదు గంటల ప్రాంతంలో ఇంట్లో ఎవరు లేని సమయంలో ఇంటి ఫ్యాన్ కు చీరతో ఉరి వేసుకున్నాడు గమనించిన ఇంటి పక్కల వాళ్ళు మరియు చికిత్స గురించి ముస్తాబాద్ ఆసుపత్రికి తీసుకువెళ్లగా అక్క డాక్టర్ పరీక్షించి చనిపోయినాడు అని తెలిపారని ఇతడు షుగర్ వ్యాధి మరియు పిట్స్ వ్యాధితో బాధపడుతూ జీవితం మీద విరక్తి చెంది తనకు తాను ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుని చనిపోయినాడు తన కొడుకు మరణంలో ఎటువంటి అనుమానం లేదని తన తల్లి పర్శా రాధ దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసినట్టు ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు..

# ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి



**చిగురుమామిడి డిసెంబర్ 23(జనంసాక్షి):** ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని,విద్యార్థుల సంఖ్యను పెంచుతూ నాణ్యమైన విద్యను అందించడానికి పాఠశాల ఉపాధ్యాయ బృందం నిరంతరం కృషి చేయాలని మండలంలోని బొమ్మనపల్లి గ్రామ సర్పంచ్ కొంకట మౌనిక చక్రధారి తెలిపారు.సర్పంచ్ గా పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మంగళవారం బొమ్మనపల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలలతో పాటు అంగన్వాడీ సెంటర్ ను సర్పంచ్,ఉపసర్పంచ్ పలువురు వార్డు సభ్యులతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి విద్యార్థుల సమస్యలను సర్పంచ్ అడిగి తెలుసుకున్నారు.ప్రైమరీ స్కూల్ వెనకాల ఉన్న అంగన్వాడి సెంటర్ బిల్డింగ్ పనులు మధ్యలో నిలిచిపోవడంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.త్రాగునీటి సమస్య గురించిఅడిగి తెలుసుకుని సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చేసేందుకు ప్రయత్నిస్తామన్నారు.పాఠశాలలో చదువుతున్న పిల్లలకు కోతలు బెడద వల్ల చాలా ఇబ్బంది జరుగుతుందని గుర్తించిన సర్పంచ్ వారం రోజుల లోపే పాఠశాలకు కోతులు రాకుండా గ్రిల్ వేయిస్తానని తెలిపారు. పాఠశాలకు వచ్చిన సర్పంచ్ మౌనిక చక్రధారి దంపతులను,ఉపసర్పంచ్ ను, వార్డు సభ్యులను పాఠశాల ఉపాధ్యాయులు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.విద్యార్థులు అప్పటికప్పుడే స్వతహాగా తయారుచేసిన గ్రీటింగ్స్ పూల బొకేలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కాసర్ల హరీష్, వార్డ్ సభ్యుడు కంది శంకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మణరావు,మాజీసర్పంచ్ కానుగంటి,గ్రామస్తులు పెండెల సదానందం,తదితరులు పాల్గొన్నారు.

## ఉపసర్పంచ్ పదవిని కైవసం చేసుకున్న 2003-04బ్యాచ్ స్టూడెంట్ మేడబోయిన రాజు



**చిగురుమామిడి:డిసెంబర్ 23(జనంసాక్షి):** ఇటీవల జరిగిన సుందరగిరి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 2003-04వ పదో తరగతి కి చెందిన మెడబోయిన రాజు,శ్రీమూర్తి శ్రీనివాస్ అత్యధిక మెజార్టీతో గెలుపొందడం 2003-04బ్యాచ్ కి గర్వకారణం అని వారి స్నేహితులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ ఎన్నికల్లో మేడబోయిన రాజు 6వ వార్డు నుండి,శ్రీమూర్తి శ్రీనివాస్ 2వ వార్డు నుండి పోటీ చేసి ఊహించని మెజారిటీతో విజయం సాధించారన్నారు.రిజర్వేషన్ అనుకూలంగా రావడంతో ఇద్దరూ గ్రామ పాలక వర్గంలో సభ్యులుగా ఎన్నికై,అందులో మేడబోయిన రాజు ఉపసర్పంచ్ పదవిని కైవసం చేసుకోవడం మరింత సంతోషంగా ఉందన్నారు.ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో 2003-04 పదవ తరగతి బ్యాచ్ మిత్రులు కలిసి ఉపసర్పంచ్ మేడబోయిన రాజు,వార్డ్ సభ్యుడు శ్రీమూర్తి శ్రీనివాస్‌లకు శాలువాలు కప్పి స్వీట్లు పంపిణీ చేసి ఘన సన్మానం చేశారు.ఈ సందర్భంగా మేడబోయిన రాజు మాట్లాడుతూ గతంలో గ్రామ అభివృద్ధి గురించి మాటల్లో మాత్రమే చర్చించేవారం,కానీ ఇప్పుడు అభివృద్ధిలో భాగస్వామిగా మారడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.ఈ విజయానికి సహకరించిన ఓటర్లకు,తోటి మిత్రులకు వారు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.చిన్ననాటి స్నేహితులు మాట్లాడుతూ మేడబోయిన రాజు చిన్ననాటి నుంచే సేవాస్ఫూర్తితో ముందుండే వ్యక్తిని,ఏ కార్యక్రమం అయినా అతనే ముందుండి మిత్రులను కలిపి నడిపించేవాడన్నారు.ఇప్పుడు గ్రామాభివృద్ధిలో కూడా గ్రామ సర్పంచ్ జంగ శిరీష వెంకటరమణ రెడ్డి తో కలిసి,ఉపసర్పంచ్‌గా తనదైన ముద్ర వేస్తాడని తమకు నమ్మకం ఉందన్నారు.ఈ విజయం మా బ్యాచ్‌కు, గ్రామానికి గౌరవాన్ని తెచ్చిందన్నారు.ఈ సందర్భంగా మిత్రులు ఉపసర్పంచ్ మేడబోయిన రాజుకు భవిష్యత్తు కార్యక్రమాల్లో మరింత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో 2003-04వ బ్యాచ్ సభ్యులు సుంకరి శ్రీనివాస్,పత్తేం రమేష్ (పీఆర్పీ న్యూస్),గైని శ్రీకాంత్, చిలుమోజు శ్రీకాంత్,బత్తిని రవీందర్,శ్రీమూర్తి శ్రీనివాస్ (సీఆర్ పీ),గైని శ్రీనివాస్,శ్రీమూర్తి పెద్ద శ్రీనివాస్,జీల రమేష్, జీల రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు మెచ్చేలా పాలన అందించాలి



**మంథని, (జనంసాక్షి) :** తమపై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన ప్రజలు మెచ్చేలా పాలన చేయాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు నూతన సర్పంచ్, ఉప సర్పంచ్ లకు సూచించారు. మంగళవారం పెద్దపల్లి జిల్లా మంథనిలోని శివకిరణ్ గార్డెన్ లో తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా, మంథని బ్లాక్ పరిధిలోని కమాన్ పూర్, మంథని, రామగిరి, ముత్తారం మండలాల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచి గెలుపొందిన సర్పంచులు, ఉప సర్పంచులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ తో పాటు ఆయా మండలాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పోచారం సర్పంచును సన్మానించిన నాయకులు



**ఎడపల్లి, డిసెంబర్ 23 ( జనంసాక్షి ) :** ఎడపల్లి మండలం పోచారం సర్పంచ్ నీరడి జ్యోతి రవికుమార్ లను మంగళవారం కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ మేరకు సర్పంచ్ నీరడి జ్యోతి రవికుమార్, ఉప సర్పంచ్ జక్కు రజిత, వార్డ్ మెంబర్లను సైతం నాయకులు పూలమాలలు శాలువలతోఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నగునూరి రాజశేఖర్,సుంకరి సుదర్శన్. పలు గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యక ర్తలు, యువకులు పాల్గొన్నారు.

## క్షేత్ర పర్యటనలో నాటు వేసిన విద్యార్థులు

**బోధన్, డిసెంబర్ 23 ( జనంసాక్షి ) :** జాతీయ రైతు దినోత్సవం సంధర్బంగ బోధన్ పట్టణంలోని పీఎంశ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల (జేసీ) విద్యార్థులు మంగళవారం పంటల పరిశీలన కోసం క్షేత్ర స్థాయిలో పర్యటించారు.హెచ్ఎం బాలచంద్రం విద్యార్థులను ఓ పంట పొలం వద్దకు తీసుకెళ్లి రైతులు నాటు వేస్తున్న విధానంపై వివరిం చారు.విద్యార్థులు కూడా రైతులుగా మారి కాసేపు నాటు వేశారు.దేశానికి అన్నం పెడుతున్న రైతులకు ఈ సంధర్బంగ హెచ్ఎం బాలచంద్రం, విద్యార్థులు జాతీయ రైతు దినోత్సవం సంధర్బంగ శుభాకాంక్షలు తెలిపారు.

# ఈనెల 25న టిఆర్ఎస్(డి)లో పెద్ద ఎత్తున చేరికలు

## హుస్నాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ భరత్ రెడ్డి ఆధ్వర్యంలో చేరికలు



**చిగురుమామిడి డిసెంబర్ 23(జనంసాక్షి):** తెలంగాణ రక్షణ సమితి డెమోక్రటిక్ పార్టీలో ఈనెల 25న గురువారం చిగురుమామిడి మండల కేంద్రంలో పెద్ద ఎత్తున చేరికలు ఉన్నట్లు హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, పార్టీ ఇంచార్జ్ చింతల భరత్ రెడ్డి తెలిపారు.మంగళవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో భరత్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్లుగా ఎన్నికై ప్రమాణస్వీకారం చేసిన సర్పంచులు గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధిలో దూసుకుపోవాలని, ఎన్నికైన సర్పంచులకు, ఉపసర్పంచ్ లకు, వార్డు సభ్యులకు అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికైన సర్పంచుల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వ నిధులు మంజూరు చేసి వారి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు.తెలంగాణ రక్షణ సమితి డెమోక్రటిక్ పార్టీలో చేరికల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శి తోడేటి శంకర్ గౌడ్ హాజరవుతున్నట్లు భరత్ రెడ్డి తెలిపారు.రాబోయే ఎంపీటీసీ, జడ్పీటిసి ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పార్టీని మరింత బలపరిచేందుకు గ్రామస్థాయిలో కార్యకర్తలు పటిష్టంగా పనిచేయాలని వారు పిలుపునిచ్చారు.

# మంత్రి శ్రీధర్ బాబును కలిసిన కన్నాల సర్పంచ్



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని నియోజకవర్గ పరిధిలోని పాలకుర్తి మండలం కన్నాల గ్రామ నూతన సర్పంచ్ మల్కా రామస్వామి, పాలకవర్గ సభ్యులు మంగళవారం రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామ అభివృద్ధికి నూతన పాలకవర్గం పాటుపడాలని సూచించారు. వారి వెంట కాంగ్రెస్ నాయకులు గుండేటి రాజేష్ తదితరులు ఉన్నారు.

# మాట ఇచ్చి నిలబెట్టుకున్న సర్పంచ్



**పెద్ద కొడప్గల్ డిసెంబర్ 24 (జనంసాక్షి):** స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికలలో అభ్యర్థులు ఓట్ల కోసం అనేక హామీలు ఇస్తూ ఉంటారు. కానీ తీరా గెలిచాక నెరవేర్చడంలో అలసత్వం వహిస్తారు. ఇందుకు భిన్నంగా పెద్ద కొడప్గల్ మండలం కాటేపల్లి సర్పంచ్ మహాదేవి శివకుమార్ పటేల్ సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే గ్రామంలో తాగునీటి సమస్యను తీర్చడానికి బోర్లు వేయించారు. గ్రామాన్ని ఉత్తమ గ్రామంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన సర్పంచ్



**ముత్తారం డిసెంబర్ 23(జనంసాక్షి)** ముత్తారం మండల కేంద్రానికి చెందిన అమ్ము లక్ష్మి మంగళవారం ఉదయం మృతి చెందిందని విషయం తెలియగానే నూతన గ్రామ సర్పంచ్ సుధాటి రవీందర్ రావు మృతురాలి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను అయన పరామర్శించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ బాధిత కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని అన్నారు.అయన వెంట ఉపసర్పంచ్ అమ్ము రజిత శ్రీనివాస్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు సల్ల సమ్మయ్య అమ్ము కుమార్, వినోద్, దేవేందర్ తోపాటు తదితరులు ఉన్నారు.

## గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### బొప్పాపూర్ సర్పంచ్ గీతాంజలి



ఎల్లారెడ్డిపేట, డిసెంబర్ 23, (జనంసాక్షి) : గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరు విజ్ఞానవంతులు కావాలని బొప్పాపూర్ గ్రామ సర్పంచ్ ఇల్లెందుల గీతాంజలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ గ్రామంలో గ్రామ గ్రంథాలయాన్ని గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులతో కలిసి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గీతాంజలి మాట్లాడుతూ పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే యువత కోసం అన్ని రకాల పుస్తకాలను అందుబాటులోకి తెస్తామన్నారు. గ్రంథాలయాల ద్వారా నిరుద్యోగులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. అన్ని రకాల పుస్తకాలు ఉండడం వలన పోటీ ప్రపంచంలో నిరుద్యోగులు రాణించవచ్చన్నారు. గ్రంథాలయాలను యువకులే కాకుండా ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొండాపురం వెంకట్‌రెడ్డి, వార్డు సభ్యులు చంద్రరెడ్డి, పద్మరెడ్డి, కృష్ణ, నాయకులు సతీష్, శ్రీనివాస్, నారాయణరెడ్డి, గ్రామస్తులు రాజు, ఆంజనేయులు, గ్రామ కార్యదర్శి సంతోష్‌లు పాల్గొన్నారు.

## గొర్రెలకు నట్టల నివారణ మందుల పంపిణి



**ఎల్లారెడ్డిపేట, డిసెంబర్ 23, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండలంలోని హరిదాస్‌నగర్ గ్రామంలో మంగళవారం సర్పంచ్ చిర్రం నాగరాజు యాదవ్, పశు వైద్య అధికారి రాహుల్ ఆధ్వర్యంలో గొర్రెలకు నట్టల నివారణ మందులు వేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చిర్రం నాగరాజు మాట్లాడుతూ గొర్రెల పెంపకందారులు సకాలంలో గొర్రెలకు నట్టల నివారణ మందులు వేసి గొర్రెలకు అనారోగ్యం రాకుండా జాగ్రత్తలు వహిస్తూ వాటిని కాపాడుకోవాలని సూచించారు. గొర్రెలకు ఏమైనా సమస్య వస్తే గ్రామ సర్పంచ్‌గా తనకు సమాచారం అందించాలని లేనియెడల పశువైద్యాధికారి రాహుల్‌కు సమాచారం ఇస్తే వెంటనే చికిత్సలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుమ్మడి సతీష్, వార్డ్ సభ్యులు బొల్లురాజు, నితీష్, మానుక మల్లేశం, రవి, ప్రసాద్, గంటయ్య పాల్గొన్నారు.

## గంభీరావుపేటలో జాతీయ రైతు దినోత్సవ వేడుకలు



**గంభీరావుపేట డిసెంబర్ 23 (జనం సాక్షి)**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని గాయత్రి ఫంక్షన్ హాల్ లో జాతీయ రైతు దినోత్సవ వేడుకలను బ్రహ్మకుమారిస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ శాసనసభ్యులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు కటకం మృత్యుంజయం గ్రామ సర్పంచ్ మల్లుగారి పద్మ నర్సాగౌడ్ హాజరయ్యారు అనంతరం వారు మాట్లాడుతూ దేశానికి వెన్నుముక రైతు అని,అన్నం పెట్టడం కోసం అ హర్నిశలు కృషి చేసే రైతన్నకు కోటి వందనాలు పేర్కొన్నారు. సైనికులు దేశానికి కాపాడే బాధ్యత తీసుకుం టే.. రైతు దేశాని కి అన్నం పెట్టే గొప్ప బాధ్యతను తీసుకోవడం గర్వించదగ్గ విషయం అన్నారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి మాజీ సర్పంచ్ అక్క పెల్లి బాలయ్య వార్డు మెంబర్లు ఎగదండి స్వామి చిలక ప్రశాంత్ కరువారి శంకర్ అక్క పెల్లి శిరీష అక్కపెల్లి లత ఎగదండి అర్జున్ ఈరబోయిన నరేష్ బ్రహ్మకుమారిస్ సుకన్య లలిత పద్మ విజయ శారద తులసి సుజాత తో పాటు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ఉచిత నట్టల నివారణ మందుల పంపిణి



**మల్లాపూర్, డిసెంబర్23 (జనంసాక్షి)** మండలంలోని ముత్యంపేట గ్రామంలో పశువైద్య పశుసంవర్ధక శాఖ అధ్వర్యంలో గొర్రెలు, మేకల్లో ఉచిత నట్టల నివారణ మందుల కార్యక్రమాన్ని ముత్యంపేట గ్రామ సర్పంచ్ తెలు నరేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ముత్యంపేట్ పశువైద్యుడు డాక్టర్ అశోక్ మాట్లాడుతూ బాహ్య పరన్నా జీవులు పిడుదులు, గోమార్లు, పేలు, మిన్నల్లులు ఇవి జీవాల చర్మాన్ని కుడుతూ, రక్తాన్ని పీలుస్తూ, జీవాలకు రక్త హీనత కలిగి జీవాలు నీరసించి పోతాయి. వ్యాధి నిరోధక శక్తి తగ్గిపోయి అనేక రోగాలకు కారణమవుతాయి.అంతర పరాన్న జీవుల విషయానికి వస్తే, పొట్ట జలగలు, కార్జపు జలగలు, రక్తపు జలగలు అనేవి ముఖ్యమైనవి.అంతర పరాన్న జీవులు జీవాల శరీరం లోని ముఖ్య భాగాలలో, అవయవాలలో నివసిస్తాయి.అందువలన జీవాలలో ఎదుగుదల కుంటుపడుతుంది.తరచుగా ఎదో ఒక వ్యాధికి గురి అవుతూ ఉంటాయి.రోగాలను తట్టుకునే శక్తి తగ్గిపోతుంది. మేత సరిగా మేయలేవు జీవాలుబరువు కోల్పోతాయి. కాబట్టి మాంసం దిగుబడి తగ్గిపోయిపెంపకం దారులకు ఆర్థికంగా రావలసినంత ఆదాయం రాదు కాబట్టి ప్రతి 3 నెలల పైబడిన గొర్రెలు మేకలకు నట్టల మందులు వేయించాలనిరైతులకు అవగాహన కల్పించడం జరిగింది .ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ అశోక్,సహాయక సిబ్బంది ఇక్బాల్, రవీందర్, సాయన్న, పంచాయితీ కార్యదర్శి అబ్దుల్ మోబిన్, ముత్యంపేట గ్రామ ఉపసర్పంచ్ వంగ పోతయ్య, కరోబార్ శ్రీనివాస్, రోడా శ్రీనివాస్ రైతులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించి, కనీస వేతనం ఇవ్వాలని ఆశా వర్కర్ల ధర్నా, వినతి



**ఎల్లారెడ్డిపేట, డిసెంబర్ 23, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా వర్కర్లు తమ సమస్యలు పరిష్కరించాలని, నెలకు కనీస వేతనం కింద 18 వేలు పారితోషికం ఇవ్వాలని మంగళవారం రాష్ట్ర సిఐటియు అనుబంధ సంస్థ పిలుపుమేరకు ఆశా వర్కర్లు ధర్నా నిర్వహించి, మండల వైద్యాధికారి సారియా అంజుమ్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్ యూనియన్ అధ్యక్షురాలు రాణి మాట్లాడుతూ డిసెంబర్ నెలలో చేసిన లెప్రసి సర్వేకు అదనంగా డబ్బులు చెల్లించాలని, గతంలో పెండింగ్‌లో ఉన్న లెప్రసీ, పల్స్ పోలియో, ఎలక్షన్ విధులు నిర్వహించిన డబ్బులను ప్రభుత్వం వెంటనే చెల్లించాలన్నారు. ఆశా వర్కర్లు 24 గంటలు విధులు నిర్వహించడం జరుగుతుందని, గర్భవతులకు ఇలాంటి సమస్యలు రాకుండా ప్రసవం ఏ రాత్రి అయినా కూడా వారి వెంట ఉండడమే కాకుండా తల్లి, బిడ్డ సంరక్షణకు పాల్పడుతు ఇంటింటికి తిరిగి వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ కష్టాన్ని గుర్తించడం లేదని, గుర్తించిన కూడా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో మా సమస్యలన్నీ పరిష్కరిస్తామని హామీలు ఇచ్చి మళ్లీ యాధావిధిగా ఆశ వర్కర్లను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. నిత్యావసర ధరలు పెరిగినందున తమ కుటుంబాలు బ్రతకడం కష్టతరంగా ఉందన్నారు. వెంటనే ప్రభుత్వం కనీస వేతనం 18వేలు ఇచ్చి తమ సమ్యలన్నీ పరిష్కరించాలని కోరారు. లేనియెడల మళ్లి ధర్నాలు, ఆందోళనలు చేస్తామని ఆశ వర్కర్ యూనియన్ మండల అధ్యక్షురాలు రాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి సునంద, గీత, స్రవంతి, శోభ, స్వప్న, సునీత, లత, సరిత, తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీతోనే మహిళా సాధికారత సాధ్యం

### ఎడపల్లి సర్పంచ్ కందగట్ల రాంచందర్



**ఎడపల్లి, డిసెంబర్ 23 ( జనంసాక్షి ) :** భారతీయ జనతా పార్టీ తోనే మహిళా సాధికారత సాధ్యపడుతుందని అయితే మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు జల్ జీవన్ అండ్ ఉమెన్ ఎంపవర్మెంట్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత కుట్టుమిషన్ శిక్షణ అందించడం అభినందనీయమని ఎడపల్లి సర్పంచ్ కందగట్ల రాంచందర్ స్పష్టం చేశారు. ఎడపల్లి మండల కేంద్రంలో గత నెల రోజుల నుండి మహిళలకు జల్ జీవన్ అండ్ ఉమెన్ ఎంపవర్మెంట్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ కేంద్రాన్ని నిర్వహించారు. ఈ కుట్టుమిషన్ శిక్షణ ముగిసిన సందర్భంగా మహిళలకు ఎడపల్లి సర్పంచ్ చేతుల మీదుగా సర్టిఫికెట్లను అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, మహిళా శక్తి ఎంతో అపారమైందని మహిళలు ఆర్థికంగా ఎదిగే విధంగా దృష్టి సారించాలన్నారు. కేంద్ర ప్రభుత్వ హయాంలో మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు పెద్దపీట వేయడం జరుగుతుందని అందులో భాగంగానే ముద్ర రుణాలను అందించడం జరిగిందన్నారు. ఆర్థిక స్వాలంబన కోసం మహిళలు ఇలాంటి ఉచిత కుట్టు మిషన్ కేంద్రాలను వినియోగించుకోవడం అభినందనీయమన్నారు. ఎడపల్లి గ్రామంలో సైతం మహిళల అభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టి సారిస్తానని ఎడపల్లి సర్పంచ్ కందగట్ల రాంచందర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జల్ జీవన్ అండ్ ఉమెన్ ఎంపవర్మెంట్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ సీఈవో రవికుమార్, రెడ్డి కా సంఘం అధ్యక్షులు ప్యాట గంగాధర్, నాయకులు లక్ష్మణ్ గౌడ్, న్యావనంది రాజు, కోఆర్డినేటర్ ఆదిలక్ష్మి, శిక్షకులు ద్యాకం జ్యోతి, కీర్తన, శిక్షణ తీసుకున్న మహిళలు పాల్గొన్నారు.

## సర్పంచ్, ఉప సర్పంచ్ లు వీరే

**పెద్ద కొడప్గల్ డిసెంబర్ 23 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండలంలోని 24 గ్రామాలలో సర్పంచ్, ఉప సర్పంచ్ ల వివరాలు ఈ విధంగా ఉన్నాయి... అంజని సర్పంచ్ గా బిరాదర్ సాయాగౌడ్, ఉపసర్పంచ్ గా సోనీబాయి, బాబుల్గావ్ సర్పంచ్ రవికుమార్, ఉప సర్పంచ్ బీరుగొండ, బేగంపూర్ సర్పంచ్ పెద్దోళ్ల సునీత, ఉప సర్పంచ్ ఎల్లయ్య, బూరుగుపల్లి సర్పంచ్ దేవకతే మారుతిరావ్, ఉప సర్పంచ్ సాయిలు, చావుని తాండ సర్పంచ్ బస్సీ సునీత, ఉప సర్పంచ్ బర్దావ్ మిఠ్ఠి, చిన్న దేవిసింగ్ తాండ సర్పంచ్ బదావత్ హీర్ సింగ్, ఉప సర్పంచ్ కల్లుబాయి, జగన్నాథ్పల్లి సర్పంచ్ గొడంధ్ల వెంకయ్య, ఉప సర్పంచ్ అనిత, కాస్లాబాద్ సర్పంచ్ ఆకుల చైతన్ యాదవ్, ఉప సర్పంచ్ బస్వంత్, కాటేపల్లి సర్పంచ్ మహాదేవి, కాటేపల్లి తాండ సర్పంచ్ గోతి రవీందర్, ఉప సర్పంచ్ సరిచంద్, కుబ్యానాయక్ తాండ సర్పంచ్ సాళ్లె గాయత్రి, ఉప సర్పంచ్ కాశీనాథ్, లింగంపల్లి సర్పంచ్ మచేవార్ భాస్కర్, ఉప సర్పంచ్ నాందేవ్, పెద్ద దేవిసింగ్ తాండ సర్పంచ్ బామన్ లలితాబాయి, ఉప సర్పంచ్ చందర్ బాయి, పెద్ద కొడప్గల్ సర్పంచ్ విజయలక్ష్మి, ఉప సర్పంచ్ నాగరాజ్, పోచారం సర్పంచ్ మరాఠీ బాలాజీ, ఉప సర్పంచ్ రాజు, పోచారం తండా సర్పంచ్ సీతాబాయి, ఉప సర్పంచ్ శశిరేఖ, సముందర్ తాండ సర్పంచ్ దేవసోత్ హారిక, ఉప సర్పంచ్ శేషాబాయి, శివాపూర్ సర్పంచ్ ఉత్తమ్ రావ్, ఉప సర్పంచ్ దొండిబా, చిన్న తక్కడపల్లి సర్పంచ్ మేత్రి వినోద్, ఉప సర్పంచ్ అలిమాబీ, తలాబ్ తాండ సర్పంచ్ జాదర్ సుమిత్ర, ఉప సర్పంచ్ కమలాబాయి, టీకారం తండా సర్పంచ్ బర్దావల్ రాజేందర్, ఉప సర్పంచ్ జైత్రాం, విట్టల్ వాడి సర్పంచ్ రాథోడ్ శివాజీ, ఉప సర్పంచ్ శ్రీనివాస్, విట్టల్ వాడి తాండ సర్పంచ్ పవార్ భూరిబాయి, ఉప సర్పంచ్ రుక్కిబాయి, వడ్లం సర్పంచ్ శ్రీదేవి, ఉప సర్పంచ్ పార్వతి.

## 4 గ్రామాల రైతుల కోసం పవర్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు

**గంభీరావుపేట డిసెంబర్23(జనంసాక్షి ):** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని రాజుపేట, కొత్తపల్లి, శ్రీగద, కొల్లమద్ది గ్రామాల పరిధిలోని సబ్స్టేషన్ లో మంగళవారం రోజున 5 ఎంవిఏ సిటిఆర్ ను తొలగించి నూతనంగా 8 ఎంవిఏ సీటీఆర్ ను ఏర్పాటు చేశారు దీని విలువ సుమారు కోటి రూపాయలు వరకు ఉంటుంది దీనిని రైతుల అధిక లోడు సమస్యను నిరోధించడానికి ఉపయోగపడుతుంది ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ గొరివేని నారాయణరావు ఆయా గ్రామాల సర్పంచులు వార్డ్ మెంబర్లు సంబంధించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు



## అర్జీదారు వద్దకే భూమి రిజిష్ట్రేషన్



**రాయికల్ డిసెంబర్ (జనం సాక్షి):** రాయికల్ తహసీల్దార్ నాగార్జున అర్జీదారు మల్లాపూర్ మండలం దాంరాజ్ పల్లి వెళ్లి రిజిష్ట్రేషన్ చేశారు. పేరాలసిస్ తో నడవలేని స్థితిలో అర్జీదారు ఐరస్ మరియు ఈ కె వై సి సంతకాలు తీసుకుని రిజిష్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసి పత్రాలు అందజేశారు.

## ప్రజల అండదండలతో సర్పంచ్ గా విజయం సాధించా..

○ అంకాపూర్ గ్రామాన్ని మరింత ఆదర్శంగా తీర్చిదిద్దుదాం..

○ అంకాపూర్ సర్పంచ్ అంక్సాపూర్ దేవేందర్ రెడ్డి..



**ఆర్మూర్, డిసెంబర్ 23 ( జనంసాక్షి):** అంకాపూర్ గ్రామ ప్రజల అండదండలతోనే సర్పంచ్ ఎన్నికల్లో ఘన విజయం సాధించానని సర్పంచ్ అంక్సాపూర్ దేవేందర్ రెడ్డి అన్నారు. ఆర్మూర్ మండలంలోని అంకాపూర్ గ్రామ పంచాయతీలో మీడియాతో మాట్లాడారు. అంకాపూర్ గ్రామాన్ని మరింత ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉంటానన్నారు. గ్రామాన్ని పార్టీలకతీతంగా, ఎలాంటి రాజకీయ భేదం లేకుండా గ్రామ అభివృద్ధికి పాల్పడ తానన్నారు.రాజకీయం కేవలం ఎన్నికల వరకే అని,గెలిచిన తర్వాత గ్రామంలోని సమస్యలు పరిష్కరించడమే ప్రధాన ఎజెండా అన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించినందున గ్రామ ప్రజలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఆర్జీ-3 & ఏపిఏలో సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..



**జనం సాక్షి రామగిరి:** సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగరేణి సంస్థ రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్టు ఏరియాల ఆధ్వర్యంలో సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లు హాజరైనారు. వేడుకల్లో భాగంగా జీఎం కార్యాలయంలో రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు సింగరేణి పతాకావిష్కరణ చేశారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ తెలంగాణలోనే ముఖ్య భూమిక పోషిస్తుందని, ప్రత్యక్షంగా పరోక్షంగా వేలాది మందికి జీవనోపాధి కల్పిస్తుందని అన్నారు. అంతేకాకుండా పరిసర ప్రాంతాల ప్రజల కోసం అనేక సామాజిక సేవా, పర్యావరణ హిత కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. నిరుద్యోగ యువత కోసం వివిధ విభాగాల్లో నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర విద్యుత్ అవసరాల నిమిత్తం బొగ్గును వెలికి తీసి సరఫరా చేయడంతో పాటు, థర్మల్, సోలార్ విద్యుత్ కూడా ఉత్పత్తి చేయడం జరుగుతుందన్నారు. ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, సింగరేణి సంస్థ వివిధ రకాల వ్యాపార విస్తరణ లో ముందుకు సాగుతుందని తెలిపారు. అందరికీ సింగరేణి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. తదుపరి ఏరియాలో ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన అధికారులను, ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. అంతేకాకుండా వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు, జానపద, సినిమా గీతాలపై నృత్యాలను ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు.తదుపరి సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏరియాలో మహిళలకు నిర్వహించిన వివిధ ఆటల పోటీలు, వెల్ బేబీ షో పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ వేడుకల్లో ప్రాతినిధ్య సంఘం ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి, ఏరియా అధికారుల సంఘం అధ్యక్షుడు కోల శ్రీనివాస్, సేవా అధ్యక్షురాలు నరేంద్ర అలివేణి-సుధాకరరావు, ఎస్వోటు జీఎంలు యం.రామ్మోహన్, బి.సత్యనారాయణ, ఏరియా ఇంజనీర్ సుధాకర్ రెడ్డి, ప్రాజెక్ట్ అధికారులు ప్రవీణ్ వి పాంటింగ్, జంగేటి రాజశేఖర్, విభాగాధిపతులు రాజేంద్ర కుమార్, సుదర్శనం, బి.వి. సత్య నారాయణ, మురళి కృష్ణ, రాజారెడ్డి, జనార్దనరెడ్డి, రాజేశ్వరి, వివిధ గనుల, విభాగాల అధిపతులు, అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు, సేవా సభ్యులు పాల్గొన్నారు.



## నాణ్యత లోపం వల్లే అడవిసోమనపల్లి చెక్ డ్యామ్ కూలింది..!

**చెక్ డ్యామ్ పరిశీలించిన మంత్రి శ్రీధర్ బాబు**

ఎవరి కోసం ఈ చెక్ డ్యామ్ నిర్మాణాలు చేపట్టారని, దీనివల్ల ఎవరికి మేలు జరిగిందని, చెక్ డ్యామ్ నిర్మాణం ప్రారంభం నుండి కూలిపోవడానికి గల కారణాలను పూర్తిస్థాయిలో విచారణ చేపడతామని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు.



## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

**ముత్తారం డిసెంబర్ 23 (జనంసాక్షి)** ముత్తారం మండలం హరిపురం గ్రామ తాజా సర్పంచ్ మెంగని సమత తిరుపతి ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్ది ళ్ళ శ్రీధర్ బాబు సమక్షంలో హరిపురం బీఆర్ఎస్ పార్టీ నాయకులు క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు వారికి ఐటి శాఖ మంత్రి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఆదరిస్తూ.. పంచాయతీ ఎన్నికలలో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టినందున కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు సూచించారు. రాబోయే ఎన్నికల్లో మరిన్ని విజయాలు సాధించడం కోసం ప్రతి ఒక్కరు అహర్నిశలు కష్టపడాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, మాజీ జెడ్పిటిసి చొప్పరి సదానందం, కమాన్పూర్ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య, మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు వాజిద్ పాషా, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గాధం శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యార రాజయ్య తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ నేత్రదానం..ఇద్దరికి చూపు..



**గోదావరిఖని, జనంసాక్షి :** పెద్దపల్లి జిల్లా గోదావరిఖని సంజయ్ గాంధీ నగర్కు చెందిన సింగరేణి రిటైర్డ్ కార్మికుడు సిరిమల్ల కొమురయ్య (75) సోమవారం సాయంత్రం గుండెపోటుతో మృతి చెందారు. ఇంటి పెద్దను కోల్పోయిన బాధలోనూ ఆయన కుటుంబం మానవత్వానికి పెద్దపీట వేసింది. మృతుడు కొమురయ్య కార్నియాలను మంగళవారం దానం చేసి ఇద్దరు అంధులకు చూపును అందించారు. భార్య లక్ష్మీ, కొడుకులు?కోడళ్ళు మల్లేష్?రమ్య, సంపత్?రేఖ, శ్రీకాంత్?భవాని, సంధ్య?గంగరాజు సమ్మతితో సదాశయ ఫౌండేషన్ ప్రచార కార్యదర్శి కే.ఎస్. వాసు ఆధ్వర్యంలో ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సహకారంతో కార్నియాలను సేకరించి హైదరాబాద్కు తరలించారు. విషాద సమయంలోనూ సేవాభావాన్ని చాటిన కొమురయ్య కుటుంబానికి పలువురు జోహార్లు అర్పించారు. నేత్రదానానికి అంగీకరించిన కుటుంబ సభ్యులను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు టి. శ్రవణ్ కుమార్, కార్యదర్శి లింగమూర్తి, ప్రతినిధులు సానా రామకృష్ణా రెడ్డి, నూక రమేష్, మారెల్లి రాజిరెడ్డి, లగిశెట్టి చంద్రమౌళి, భీష్మాచారి, కే.ఎస్.వాసు, వెద్దీ అనంతరాములు, కవిత, రామన్న, రఘురాం తదితరులు అభినందించారు.

# నేడే కరీంనగర్‌లో "కిసాన్ గ్రామీణ మేళా"

**ప్రారంభించనున్న హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ**

**కిసాన్ గ్రామీణ మేళాకు ఏర్పాట్లు పూర్తి**



**కరీంనగర్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 23 (జనంసాక్షి):** రైతులు, మహిళా సంఘాలు, గ్రామీణ ప్రజల ఆర్థిక ప్రగతిని లక్ష్యంగా చేసుకొని 'కిసాన్ జాగరణ్' ఆధ్వర్యంలో కరీంనగర్ వేదికగా నేడు భారీ ఎత్తున "కిసాన్ గ్రామీణ మేళా" నిర్వహిస్తున్నట్లు కిసాన్ జాగరణ్ అధ్యక్షులు పి. సుగుణాకర్ రావు తెలిపారు. ఈ మేళాను హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, గత 2022, 2023 సంవత్సరాల్లో నిర్వహించిన కిసాన్ గ్రామీణ మేళాలకు తెలంగాణలోనే అత్యధిక సంఖ్యలో రైతులు హాజరై రికార్డు సృష్టించారని తెలిపారు. ఈసారి అంతకుమించి వినూత్న కార్యక్రమాలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో మేళాను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. హైదరాబాద్ హైటెక్స్, ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ వంటి ప్రాంతాలకు వెళ్లలేని దూరప్రాంత రైతుల కోసం రైతు చెంతకే సాంకేతికతను తీసుకురావాలనే ఉద్దేశంతో కరీంనగర్‌ను వేదికగా ఎంచుకున్నట్లు వారు తెలిపారు.



## 6 కోట్ల రూపాయలతో సుల్తానాబాద్ పట్టణ,రోడ్ల అభివృద్ధి!

ముందుగా తారు రోడ్డు నిర్మాణం చేపట్టి దశలవారీగా డివైడర్ సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేపడుతామని అనంతరం ఐలాండ్స్ ఏర్పాటు. చేపడతామని తెలిపారు. గత తొమ్మిది సంవత్సరాల కాలంలో అప్పటి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి సుల్తానాబాద్ మండలంపై సవతి తల్లి ప్రేమను చూపారని,ఇక్కడ అభివృద్ధిని విస్మరించి, గతంలో పాత తాలూకా గా ఉన్న ఈ ప్రాంతంలో నీ కార్యాలయాలను సైతం తరలించుకు పోయారని ధ్వజమెత్తారు.పోస్టుమార్టం తో పాటు అప్పటి ఎమ్మెల్యే గీట్ల ముకుంద రెడ్డి ఈ ప్రాంతంలో పాత తాలూకా గా గుర్తించి 1989- 90 లో రెండు ఎకరాల స్థలం కేటాయించి ఐసిడిఎస్ కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తే దానిని తరలించకపోవడం సిగ్గుచేటు అన్నారు. స్థానిక ఐబి కార్యాలయంలో ఆర్ అండ్ బి డి ఈ ఆఫీస్ విద్యార్థుల డిస్టెన్స్ సర్టిఫికెట్ కోసం ఏర్పాటు చేస్తే దానిని తరలించారని అన్నారు. ఇలా మండలంలో అనుకూలంగా ఉన్న అన్ని కార్యాలయాలను తరలించాలని పేర్కొన్నారు. ఐబి ఇరిగేషన్ త్రాగునీటి ఆర్డబ్ల్యూఎస్ సెక్షన్ కార్యాలయం నిర్వీర్యం చేశారని అన్నారు. గతంలో ఎమ్మెల్యేలుగా ఉన్న గిట్ల ముకుంద రెడ్డి, బిరుదు రాజమల్లు ఈ ప్రాంతంపై అమితమైన ప్రేమను చూపి కార్యాలయాలను తీసుకువచ్చి ఏర్పాటు చేస్తే, దాసరి మనోహర్ రెడ్డి వాటిని తరలించుకుపోయారని అన్నారు. రానున్న రోజుల్లో సుల్తానాబాద్ పట్టణాన్ని అతి సుందరంగా తీర్చిదిద్దామని గతంలో పాత జెండా చౌరస్తా నుండి సిసి రోడ్లను ఏర్పాటు చేయడం జరిగిందని మిగిలి ఉన్న పోలీస్ స్టేషన్ ఏరియా గజ బీన్ కార్ జగన్, హజారుద్దీన్ ఆస్పటల్ ఏరియా వడ్డెర కాలని, మేరావాడ, తదితర కాలనీలలో రోడ్లను పూర్తి చేపడతామని అలాగే పాత రహదారి సుద్దాల, రేగడి మద్ది కుంట, మియాపూర్, తదితర గ్రామాలకు వెళ్లే రోడ్డున సైతం పూర్తి చేస్తామని పేర్కొన్నారు. దాదాపు సంవత్సరం కాలంలో ఈ రోడ్లన్నీ పూర్తిచేస్తే సుల్తానాబాద్ 90% అభివృద్ధి పూర్తయితుందని పేర్కొన్నారు. అంతేకాకుండా,14 నుండి 15 కోట్ల రూపాయలతో అమృత 2.0 లో పెద్ద వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపట్టి పైప్లైన్ల పనులు చేస్తున్నామని త్వరలోనే త్రాగునీటి సమస్యను సైతం పూర్తిగా తొలగించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. హైదరాబాద్ రోడ్లను తలపించే విధంగా సుల్తానాబాద్ మండల కేంద్రంలో రోడ్ల నిర్మాణాన్ని చేపడుతున్నామని అభివృద్ధిలో రాజీ పడే ప్రసక్తే లేదని నాణ్యతతో కూడిన రోడ్ల నిర్మాణం చేపట్టి సుల్తానాబాద్ ను అతి సుందరంగా తీర్చిదిదెందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. రోడ్డు వెడల్పు కార్యక్రమంలో ఇండ్లు కోల్పోయి సహకరించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, మాజీ సింగిల్ విండో చైర్మన్,శ్రీగిరి శ్రీనివాస్, గాజుల రాజమల్లు, సాయిరి మహేందర్, వేగోళం అబ్బయ్య గౌడ్, చిలుక సతీష్, బిరుదు కృష్ణ, పన్నాల రామున్న,మూస్త్యాల రవీందర్, నీరుకుల్ల ఉపసర్పంచ్ దాసరి సతీష్,అమిరిశెట్టి రాజలింగం, అమీరిశెట్టి తిరుపతి, ఉస్తెం గణేష్, మహమ్మద్ రఫీక్, కందుకూరి ప్రకాష్ రావు, దున్నపోతుల రాజయ్య, గాదాసు రవీందర్, తొర్రి కొండప్రభాకర్, ఫరూక్, చింతల రాజు, నోముల శ్రీనివాస్ రెడ్డి, మోబిన్,లతోపాటు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పలువురు పాల్గొన్నారు.



## సుద్దాల లో ఎల్ఐసి నూతన క్యాలెండర్, డైరీ ఆవిష్కరించిన సర్పంచ్,సంపత్ యాదవ్

**సుల్తానాబాద్,డిసెంబర్ 23(జనంసాక్షి) :** మండలంలోని సుద్దాల గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచి ఒజ్జ సంపత్ చేతుల మీదుగా ఎల్ఐసి (లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) డైరీ, నూతన క్యాలెండర్ ను మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఎల్ఐసి అడ్వైజర్ పోగుల లింగయ్య ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా, సర్పంచ్ ఒజ్జ సంపత్ యాదవ్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత ప్రజల్లో ఆర్థిక భద్రత, పొదుపు అలవాట్లు పెంపొందించడంలో ఎల్ఐసి కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. ముఖ్యంగా రైతులు, కూలీలు, యువత భవిష్యత్ అవసరాల కోసం బీమా ప్రాధాన్యతను గుర్తించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఎల్ఐసి అడ్వైజర్ పోగుల లింగయ్య మాట్లాడుతూ, బీమా అనేది కేవలం పెట్టుబడిగా మాత్రమే కాకుండా అనుకోని పరిస్థితుల్లో కుటుంబానికి రక్షణ కల్పించే సాధనం అని వివరించారు. సుద్దాల గ్రామంలో ప్రతి కుటుంబానికి బీమా అవగాహన కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. నూతన క్యాలెండర్, డైరీలు ప్రజలకు ఉపయోగకరమైన సమాచారంతో పాటు ప్రణాళికా బద్ధమైన జీవనానికి దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమం లో ఓ జ్జ శ్రీనివాస్ యాదవ్ తో పాటు,గ్రామ ప్రజలు, ఎల్ఐసి ప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.

## ఘనంగా రైతు దినోత్సవం

**- పొలాల్లో రైతు వేడుకలు నిర్వహించిన మహిళలు**



**సుల్తానాబాద్, డిసెంబర్ 23 (జనంసాక్షి) :** రైతు దినోత్సవాన్ని మండలంలో ఘనంగా నిర్వహించారు. పొలాల్లో నాట్లు వేస్తున్న మహిళలతో కలిసి రైతు దినోత్సవ వేడుకలు మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాశరావు కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. మార్కెట్ చైర్మన్ ప్రకాష్ రావు మాట్లాడుతూ రైతు లేనిదే రాజ్యం లేదని, రైతే దేశానికి వెన్నెముకని రైతు సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే విజయరమణా రావ్ రైతు పక్షపాతిగా నిలుస్తూ ఆదర్శంగా ఉంటున్నారన్నారు. రైతులకు గిట్టుబాటు ధరతో పాటు విత్తనాలు ఎల్లవేళలా అందుబాటులో ఉంటున్నాయని, రైతు సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ప్రకాష్ రావు పేర్కొన్నారు. పొలాల్లో మహిళ రైతులతో రైతు వేడుకలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు.



## శిదిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను పునఃనిర్మించాలి

**○సంక్షేమ హాస్టల్స్ కి సొంత భవనాలను కేటాయించాలి**

**○విద్యారంగానికి నిధులు కేటాయించాలి**

**○ఏఐఎస్ఎఫ్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్**

**శంకరపట్నం డిసెంబర్ 23 (జనంసాక్షి):** అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ శంకరపట్నం మండల ముఖ్య కార్యకర్తల సమావేశం మండల కేంద్రములో మంగళవారము నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్ మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా శిధిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను, కళాశాలలను, సంక్షేమ హాస్టల్స్ ను పునః నిర్మించాలని ప్రబుత్వాన్ని డిమాండ్ చెసారు. అద్దె భవనాలలో ఉంటున్న సంక్షేమ హాస్టల్స్ కి సొంత భవనాలను ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ విద్యారంగానికి నిధులు కేటాయించాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలని కొరారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు కన్కం సాగర్, ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు మాతంగి సంతోష్, సుధీర్, ఆకాష్, జానీ, సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.



## వెన్నంపల్లి గ్రామానికి చెందిన మహిళకి గ్లాడ్ బ్లాడర్ లో (14 ఎం ఎం) స్టోన్ ను ఆపరేషన్ చేసి తొలగించిన పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి వైద్య బృందం

పెద్దపల్లి,డిసెంబర్ 23(జనంసాక్షి) :

కాల్వ శ్రీరాంపూర్ మండలం వెన్నెంపల్లి గ్రామానికి చెందిన 29 సంవత్సరాల మహిళలకు గత కొంతకాలంగా కడుపులో కుడి వైపు తీవ్రమైన నొప్పితో గ్లాడ్ బ్లాడర్ లో (14 ఎం ఎం స్టోన్ తో బాధపడుతూ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అడ్మిట్ అవ్వడం జరిగిందనీ ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ శ్రీధర్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇదివరకు ఆ మహిళకు 4 పెద్ద ఆపరేషన్లు జరిగాయి. దీని వల్ల చేయబోయే ఆపరేషన్ క్లిష్ట తరంగ ఉంటుందనీ తెలిపి సదరు పేషెంట్ కి మంగళవారం అన్ని జాగ్రత్తలు తీసుకొని డా. అమర సింహా రెడ్డి, లాప్రోస్కోప్ సర్జన్ తో లాప్రోస్కోపిక్ కొలాసిస్టెక్టమీ ఆపరేషన్ ను విజయవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సర్జరీ లో పాల్గొన్న వైద్యుల బృందం డాక్టర్ సాయి ప్రసాద్, డాక్టర్ విష్ణు చంద్రిక, డాక్టర్ స్వాతి మరియు డాక్టర్ భవాని లు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. అదేవిధంగా ప్రజలందరూ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ఆధునిక పరిజ్ఞానంతో క్లిష్టమైన శస్త్ర చికిత్సలు జరుగుతున్నాయి కావున ప్రజలు ఈ సేవలను ఉపయోగించుకోగలరని ఆసుపత్రి సూపరింటెండెంట్ తెలిపారు.

# 45వ డివిజన్ సమస్యలపై పోరాటానికి యూత్ కాంగ్రెస్ సిద్ధం

❍మహమ్మద్ అజీమ్ పోరాటానికి అండగా ఉంటాం

❍కరీంనగర్‌లో జాతీయ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఖాలిద్ అహ్మద్ పిలుపు..



**కరీంనగర్, డిసెంబర్ 23 (జనంసాక్షి) :** నగరంలోని 45వ డివిజన్ ప్రజా సమస్యల పరిష్కారానికి యూత్ కాంగ్రెస్ సమిష్టిగా పోరాడుతుందని జాతీయ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఖాలిద్ అహ్మద్ స్పష్టం చేశారు. మంగళవారం రోజు కరీంనగర్‌కు విచ్చేసిన ఆయన, 45వ డివిజన్‌కు చెందిన కాంటెస్టింగ్ కార్పొరేటర్, యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీమ్ ప్రజా కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సయ్యద్ ఖాలిద్ అహ్మద్ మాట్లాడుతూ, డివిజన్‌లో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలు, త్రాగునీటి ఇబ్బందులు, డ్రైనేజీ, రోడ్లు, వీధి దీపాలు, పారిశుద్ధ్యం వంటి ప్రతి అంశంపై ప్రజల తరఫున యూత్ కాంగ్రెస్ నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు. యువతే దేశ భవిష్యత్తు యువత శక్తిని సమాజాభివృద్ధికి వినియోగించాలని, ప్రజల సమస్యలపై స్పందించే నాయకత్వం అవసరం అజీమ్ లాంటి యువ నాయకులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలి, యూత్ కాంగ్రెస్ ప్రజల పక్షాన నిలబడి పోరాడుతుందని పేర్కొన్నారు. ప్రతి సమస్య పై అజీమ్ ముందుండాలన్నారు.

**పూర్తి మద్దతు ఇస్తాం..రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీద్**

రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మాజీద్ మాట్లాడుతూ, 45వ డివిజన్‌లో ఉన్న ప్రతి సమస్యపై మహమ్మద్ అజీమ్ ముందుండి పోరాడాలని సూచించారు. ప్రజలకు సంబంధించిన ఏ సమస్య వచ్చినా యూత్ కాంగ్రెస్ అజీమ్‌తో కలిసి ఉంటుందని భరోసా ఇచ్చారు. అవసరమైతే అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం సాధించే వరకు పోరాటం ఆగదని స్పష్టం చేశారు. యువత శక్తిని సమాజ మార్పుకు వినియోగించాలి.

**ప్రజల సమస్యలే మా అజెండా**

**45వ డివిజన్ అభివృద్ధే లక్ష్యం..మహమ్మద్ అజీమ్**

మహమ్మద్ అజీమ్ మాట్లాడుతూ, 45వ డివిజన్ ప్రజల సమస్యలే తన ప్రధాన అజెండా అని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ నిరంతరం పోరాడతానని తెలిపారు. జాతీయ, రాష్ట్ర నాయకుల మద్దతుతో డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మొత్తంగా, ఈ సమావేశం 45వ డివిజన్‌లో యూత్ కాంగ్రెస్ బలోపేతానికి, ప్రజా సమస్యలపై ఉద్యమానికి దిశానిర్దేశం చేసిన కీలక ఘట్టంగా నిలిచింది. ఈ సమావేశంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముత్యం శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి అన్వేష్, టౌన్ ప్రెసిడెంట్ విశాల్, పున్నం మధు, అంజన్ తదితర యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా ఓదెలు

**ముత్తారం డిసెంబర్ 23(జనంసాక్షి)** ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ మాజీ జడ్పీటీసీ చొప్పరి సదానందం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఐటి పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మంగళవారం ఖమ్మంపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడిగా పర్శ ఓదెలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఒక సైనికుల పనిచేసి రాబోయే ఎంపిటిసి జెడ్పిటిసి ఎన్నికల్లో ముత్తారం కాంగ్రెస్ జెండా ఎగరవడంలో కాంగ్రెస్ నాయకులు ముందు వరుసలో ఉండాలని అన్నారు.అనంతరం ఓదెలు మాట్లాడుతూ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎన్నికకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముత్తారం బి సి సెల్ మండల అధ్యక్షుడు అల్లం కుమారస్వామి, కమాన్ పూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య, ఏ ఎం సి డైరెక్టర్ జాగిరి సమ్మయ్య, నాయకులు మాట్ల రవి సోమిసెట్టి శ్రీనివాస్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్జీ-2 డివిజన్‌లో 137వ సింగరేణి డే వేడుకలు

**యైటింక్లయిన్ కాలనీ డిసెంబర్ 23 (జనంసాక్షి) :** సింగరేణి సంస్థ ఆర్జీ-2 డివిజన్‌లో 137వ సింగరేణి ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన 137వ సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ఆర్జీ-2 జీఎం బండి.వెంకటయ్య ముఖ్య అతిథిగా హాజరై సింగరేణి జండా ఎగురవేసి వేడుకను ప్రారంభించారు. ఈ సందర్భంగా జియం మాట్లాడుతు 137వ సం. రాల చరిత్ర గల సింగరేణి పుట్టిన ప్రస్తానం నుండి నేటి వరకు ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను రక్షణతో సాధిస్తు గత 27 సం. లుగా లాభాల బాటలో పయనిస్తు దక్షిణ భారతావని పరిశ్రమలకు దిక్సూచిగా, ఆదర్శంగా నిలుస్తుందన్నారు. గడిచిన గడ్డు పరిస్థితులను అధికారులు, కార్మికులు సమిష్టిగా ఎదుర్కొని పనిచేయడం వలనే సంస్థ నిలదొక్కుకుందన్నారు. మన రాష్ట్రంలోనే కాక ఒరిస్సా లో నైనీ బ్లాక్ ప్రారంభించుకున్నారు. ఇదే ఒరవడితో సంస్థ మరో వందేళ్లకు పైగా నిలదొక్కుకోవాలనే లక్ష్యంతో మారుతున్న కాలంతోపాటు బొగ్గు ఉత్పత్తి ఒక్కటే కాక ఒకవైపు సోలార్, విద్యుత్ పరిశ్రమలు నెలకొల్పుతునే మరోవైపు ఖనిజ నిక్షేపాల వెలికితీత, ఇంధనాల సరఫరా మొ. లగు వాటి వైపు దృష్టి సారించిందన్నారు. శతవసంతాల చరిత్ర గల సింగరేణిలో మనందరం పనిచేయడం అదృష్టంగా, గర్వకారణంగా భావిస్తున్నామన్నారు. ఇంత మంచి కంపెనీ మరెక్కడ లేదన్నారు. సంస్థ ఉద్యోగులందరికి ఉచిత వైద్యం, నివాస గృహం, ఉచిత విద్యుత్ సౌకర్యాలే కాకుండా మానసిక ఉల్లాసానికి మహిళలకు ఆటలపోటీలు, వెల్ బేబీ షో లాంటి కార్యక్రమాలెన్నో చేపడుతున్నారు. అనంతరం ఉత్తమ ఉద్యోగులను ఘనంగా సన్మానించి, ఆటల పోటీలలో, వెల్ బేబీ షో పాల్గొన్నవారికి బహుమతులు అందజేశారు. చిన్నారులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో ఎస్ఓటుజిఎం మాలోత్ రాముడు, సేవా అధ్యక్షురాలు బండి వనజవెంకటయ్య, అధికార ప్రతినిధి పీ. అరవింద్ రావు, అధికారుల సంఘం ప్రెసిడెంట్ పెద్ది నరసింహులు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సంతోష్ కుమార్, అధికారులు వెంకటేశ్వర్లు, జే. సునీత, షరీఫ్ మహ్మద్, అశ్విని, శిరీష హిమవర్ష, నలివెల్లి వేణుగోపాల్, సంక్షేమ అధికారి అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఓజ్జ సంపత్ యాదవ్ కు ఘన సన్మానం



**సుల్తానాబాద్,డిసెంబర్ 23(జనంసాక్షి) :** మండలంలోని సుద్దాల గ్రామ సర్పంచ్ గా ఓజ్జ సంపత్ యాదవ్ భారీ మెజార్టీతో గెలుపొందడంతో, మంగళవారం సుద్దాల గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యులు సీనియర్ అంబేద్కర్ సంఘం నాయకులు సంకనపల్లి లక్ష్మణ్ సర్పంచ్ సంపత్ యాదవ్ నివాసానికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపిన అనంతరం శాలువతో ఘనంగా కుటుంబ సభ్యులతో కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా సంకెనపల్లి లక్ష్మణ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు చెందిన సంపత్ యాదవ్ గెలుపొందడం తో సుద్దాల గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని తన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఐదు సంవత్సరాల సర్పంచ్ పదవి కాలంలో అన్ని వర్గాలకు అందుబాటులో ఉంటూ ప్రజాసేవే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు.

# వైద్యుల అంజన్ కుమార్ అధ్యక్షతన కరీంనగర్ కార్పొరేషన్ స్థాయి కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సమావేశం

**డిసెంబర్ 28 కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజున అన్ని డివిజన్లలో పథకావిష్కరణ కార్యక్రమాలు చేపట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపు : కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్..**




**కరీంనగర్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 23 (జనంసాక్షి):** కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ అధ్యక్షతన నేడు డిసిసి కార్యాలయంలో కార్పొరేషన్ స్థాయి కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగింది. కరీంనగర్ కార్పొరేషన్ నూతన కమిటీ నియామకంలో భాగంగా కార్పొరేషన్ ప్రాంతాన్ని నాలుగు జోన్లుగా విభజించడంతో పాటు ఒక్కో జోనుకు ఒక స్వాతంత్ర సమరయోధుని పేరు పెట్టడం జరుగుతుందని గతంలో డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులుగా కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం చురుకుగా పనిచేసిన వారిని గుర్తించి వారిని కొనసాగించడం లేదా నూతన కమిటీలో స్థానం కల్పించే విషయంలో నూతన కమిటీలో భాగంగా ప్రతి 11 డివిజన్లకు ఒక కార్యదర్శి , ఒక ఉపాధ్యక్షుడిని నియమించడం జరుగుతుందని దీనిపై పార్టీ శ్రేణుల అభిప్రాయాలు తీసుకునే కార్యక్రమంలో భాగంగా మంగళవారం రోజు ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని, మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలతో నూతన జిల్లా కమిటీ నియామక ప్రక్రియలో భాగంగా జిల్లాకు పిసిసి ప్రతినిధులుగా నియమితులైన నమిండ్ల శ్రీనివాస్, గుత్తా అమిత్ రెడ్డిలు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సూచనతో త్వరలోనే సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని, కార్యకర్తలు అభద్రతా భావానికి లోను కావద్దని, నూతన కమిటీ విధివిధానాలు తెలియజేయడం జరుగుతుందని అన్నారు. మనమంతా సమిష్టిగా పనిచేసి మున్సిపల్ కార్పొరేషన్ పై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. డిసెంబర్ 28 కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కార్పొరేషన్ పరిధిలోని అన్ని డివిజన్ల లో జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టడానికి పార్టీ శ్రేణులు సంసిద్ధం కావాలని వైద్యుల అంజన్ కుమార్ పిలుపు ఇచ్చారు. ఈ సమావేశంలో నాయకులు ఎండి తాజ్, మడుపు మోహన్, సిరాజు హుస్సేన్, శ్రావణ్ నాయక్, మహమ్మద్ అజీమ్, బోనాల శ్రీనివాస్, అహమ్మద్ అలీ, అబ్దుల్ రహమాన్, వంగల విద్యాసాగర్, ఎస్. ఏ. మోసిన్, షబానా మహమ్మద్ అనీఫ్, పెద్దగాని తిరుపతి, దన్న సింగ్, మేకల నరసయ్య తదితరులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## నేటి రిటైర్డ్ ఎంప్లాయిస్ నిరాహార దీక్ష ను విజయవంతం చేయాలి..

### ఆర్ఇఏ జిల్లా కన్వీనర్ జనపాల వెంకటయ్య



**వేములవాడ, డిసెంబర్ 23 (జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ ఎంప్లాయిస్ కు చెల్లించాల్సిన బకాయిలపై ఎలాంటి స్పందన లేకపోవడంతో బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు ఆర్ఇఏ (రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్) జిల్లా కన్వీనర్ జనపాల వెంకటయ్య తెలిపారు. జిపిఎఫ్, గ్రాడ్యుటి లీవ్, ఇన్కమెంట్ సరెండర్ లీవులు, తదితర బెనిఫిట్ లు 21 నెలలు గడిచినా ప్రభుత్వం చెల్లించకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వ వైఖరికిని నిరసిస్తూ తెలంగాణ గవర్నమెంట్ పెన్షన్ సంయుక్త కార్యాచరణ సమితి, రిటైర్మెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ పిలుపుమేరకు నిరాహార దీక్ష చేపడుతున్నామన్నారు. ఈ నిరాహార దీక్షలో అధిక సంఖ్యలో రిటైర్డ్ ఎంప్లాయిస్ పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వేములవాడ డివిజన్ కన్వీనర్ తిరుపతి, కో కన్వీనర్ రవీందర్, కార్యవర్గ సభ్యులు ధర్మయ్య, చక్రపాణి, భూమయ్య తదితరులు పాల్గొన్నారు.



## సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డిని సన్మానించిన నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు

**ముస్తాబాద్ డిసెంబర్ 23 (జనంసాక్షి)** ముస్తాబాద్ మండల కేంద్రంలోని నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ముస్తాబాద్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డిని సంఘం సభ్యులు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనగామ శ్రీనివాస్, జనగామ సత్యం, బాలయ్య, సంజీవ్, ముస్తాబాద్ నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు కుల బంధువులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ముత్తారం మండల సర్పంచులను సన్మానం చేసిన మంత్రి..



**ముత్తారం డిసెంబర్ 23 (జనంసాక్షి)** నూతనంగా ఎన్నికైన సర్పంచులకు అండగా ఉంటావని తెలంగాణ రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా ముత్తారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం ఆధ్వర్యంలో మంగళవారం ముత్తారం మండలం లో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో పలు గ్రామాలలో సర్పంచ్లు,ఉప సర్పంచ్లు,వార్డు సభ్యులుగా గెలిచిన వారిని మంథని నియోజకవర్గ కేంద్రంలోని శివ గార్డెన్ ఫంక్షన్ హాల్లో శ్రీధర్ ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ నేపథ్యంలో మంత్రి శ్రీధర్ బాబు ను మండలంలోని పలు గ్రామాల సర్పంచ్లు మర్యాదపూర్వకంగా కలిసి సత్కారించి ఆశీస్సులు తీసుకున్నారు.అనంతరం మంత్రి మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమాన్పూర్ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య, మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు వాజీద్ పాషా, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గాధం శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు యార రాజయ్య తోపాటు వివిధ గ్రామాల సర్పంచులు మాజీ సర్పంచ్లు, సీనియర్ నాయకులు కార్యకర్తలు మహిళాలు తదితరులు పాల్గొన్నారు .

## పోతుగల్ ఉపసర్పంచ్ కోల కృష్ణను సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు



**ముస్తాబాద్ డిసెంబర్ 23 (జనంసాక్షి)** పోతుగల్ ఉప సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా కోలా కృష్ణ గారిని పోతుగల్ సింగిల్ విండో చైర్మన్ తన్నీరు బాపురావు, తన్నీరు శ్రీనివాస్ రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సోపాల వెంకటేశ్వర్ రావు, తన్నీరు నర్సింగ రావు, మాజీ ఎంపీటీసీ కొండని బాలకిషన్ శాలువా తో సన్మానించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నాని, మెరుగు చికట్ల బాబు కవిత, బోయ సంతోష్ పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మ జాతర షీల్డ్ టెండర్కు బహిరంగ వేలం ప్రకటన

### సద్వినియోగం చేసుకోవాలి ఈవో శంకర్



**సుల్తానాబాద్, డిసెంబర్ 23(జనంసాక్షి) :** మండలంలోని నీరుకుల్లా వేగురుపల్లి శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర ఈనెల 28 నుండి 31 వరకు నిర్వహించ సందర్భాన్ని పురస్కరించుకొని, 2025-2026 సంవత్సరానికి గాను వివిధ రకాల వస్తువుల షీల్డ్ టెండర్ బహిరంగ వేలం ప్రకటన ను సద్వినియోగం చేసుకోవాలని ఆలయ కార్య నిర్వహణ అధికారి శంకర్ తెలిపారు. ఈనెల 29న జరిగే వేలంలో పాల్గొను వారు, కొబ్బరికాయలు బెల్లం అమ్ముటకు 20వేల రూపాయలు, లడ్డు పులిహోర ప్రసాదము అమ్ముటకు 20,000, పుట్నాలు ప్యాలాలు అమ్ముకొనుటకు 10,000లు, తల్లి ఆరాధన కోళ్ల అమ్మకానికి 20,000, కొబ్బరి ముక్కలు ప్రోగు చేసుకొనుటకు 20,000 గా ధరావత్తు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఆసక్తి కలవారు ప్రతి వేలమునకు వంద రూపాయలు చెల్లించి, షెడ్యూల్ ఖరీదు చేయాలని, ఈవో శంకర్ సూచించారు. ఆసక్తి గలవారు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## నాడు నేడు

### ఒకప్పుడు ప్రాణస్నేహితులు..

## ఇప్పుడు బద్ధశత్రువులు..





**నిజామాబాద్ బ్యూరో, డిసెంబర్ 22 జనంసాక్షి :** వాళ్లిద్దరూ ఒకప్పుడు ప్రాణ స్నేహితులు.అంతే కాదు వ్యాపార భాగస్వామ్యులు. రాజకీయాల్లో కొన్నాళ్ళు ఒకే పార్టీ లో కలిసి పనిచేశారు.ఆ తర్వాత పార్టీ లు మారి ప్రత్యర్థులయ్యారు. ఇపుడు ఆ ఇద్దరి మధ్య పచ్చ గడ్డి వేస్తే భగ్గు మంటోంది.నువ్వెంతనంటే నువ్వెంత అంటూ ఒకరిపై ఒకరు ఆగ్రహావేశాలకు దిగుతున్నారు.ఎవరా ఇద్దరు నేతలు..ఎక్కడ

**ఆ రివెంజ్ పాలిటిక్స్?**

ఇది నిజామాబాద్ జిల్లాలోని ఆర్మూర్. రాజకీయ చైతన్యానికి మారు పేరు ఈ ప్రాంతం.ఒకప్పుడు కాంగ్రెస్ కు ఆ తర్వాత తెలుగుదేశం 2014, 2018 లో వరుసగా రెండు సార్లు బీఆర్ఎస్ ఇపుడు తొలిసారిగా బీజేపీ ఇలా అన్ని పార్టీ లకు పట్టం కట్టారు ఇక్కడి ఓటర్లు.గత ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ ఈ మూడు పార్టీ ల మధ్య త్రిముఖ పోరులో కమలం పార్టీ ని గెలిపించారు ప్రజలు.ఇదంతా బాగానే ఉన్నా ఇటీవల కాంగ్రెస్ బీఆర్ ఎస్ ల మధ్య ఆరోపణలు ప్రత్యా రోపణలు రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి.మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి కాంగ్రెస్ నేత నియోజకవర్గ ఇంచార్జ్ వినయ్ రెడ్డి ల మధ్య ఇపుడు పచ్చ గడ్డి వేస్తే భగ్గు మంటోంది. ఈ ఇద్దరు నేతలు ఒకప్పుడు మంచి స్నేహితులు.బిజినెస్ పార్ట్నర్స్ కూడా.2014, 2018,2022 లో మూడు సార్లు జీవన్ గులాబీ పార్టీ నుంచి పోటీ చేసి 2 సార్లు గెలిచారు.2018 లో వినయ్ రెడ్డి బీజేపీ నుంచి 2023 లో కాంగ్రెస్ నుంచి పోటీ చేసి వరుసగా రెండు సార్లు ఓడిపోయారు.

ఇక్కడ తొలి ప్రయత్నంలోనే బీజేపీ నుంచి పోటీ చేసిన రాకేష్ రెడ్డి విజయం సాధించారు.అయితే జీవన్ రెడ్డి, వినయ్ రెడ్డి ల మధ్య వివాదం తార స్థాయికి చేరింది.నియోజకవర్గ ఇంచార్జి గా ఉన్న వినయ్ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని పోలీసు, రెవెన్యూ,ఇతర ముఖ్య శాఖలపై పెత్తనం చేలాయిస్తున్నారని గత కొంత కాలంగా మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి అటాక్ చేస్తున్నారు. ఇటీవల ఆర్మూర్ లో ఏసీబీ వరుస దాడులు జరుగుతున్నాయి. వీటికి వినయ్ రెడ్డి కారణమని జీవన్ రెడ్డి ఆరోపన.తనకు వాటాలు వసూల్ చేసి ఇవ్వనందుకు అధికారులపై కక్ష గట్టారని ఇందులో భాగంగా ఓ ఆర్టీఏ అధికారి మరో మున్సిపల్ కమిషనర్ కు పెట్టించాడని జీవన్ మండిపడ్డారు.అంతే కాదు పివిఆర్ అంటే పైసా వసూల్ రెడ్డి అంటూ ఘాటు విమర్శలు ఇపుడు రాజకీయ వర్గాల్లో కలకలం రేపుతున్నాయి.తన ఇంటిని జనతా గ్యారేజ్ గా మారుస్తున్నట్లు కూడా ప్రకటించారు జీవన్.ఆర్మూర్ పట్టణంలో రోడ్డు డివైడర్ల మధ్య చెట్ల నరికివేత వివాదానికి దారి తీసింది.రెండేళ్లుగా అవినీతి అక్రమాలు జరిగాయంటూ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఏర్పాటు చేశారు.అటు జీవన్ విమర్శలపై ఘాటుగా స్పందిస్తున్నారు వినయ్ రెడ్డి.పదేళ్ల పాటు ఎమ్మెల్యే గా అనేక అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని అందుకే ప్రజలు ఓడించారని మండిపడ్డారు.2014 కు ముందు జీవన్ రెడ్డి ఆస్తులెంత, ఇప్పుడెంత అని ప్రశ్నించారు.స్థానిక ఎన్నికల్లో 15 మంది ఎంపీటీసీ లు ఒక్క జెడ్పిటిసి అయినా గెలిపించుకుంటే తాను రాజకీయ సన్యాసం తీసుకుంటానని వినయ్ సవాల్ విసిరారు. మొత్తం మీద ఈ ఇద్దరు యువ నేతల మధ్య ఆధిపత్య పోరు రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది.ఒకప్పటి మిత్రులు ఇపుడు భద్ద శత్రువులుగా మారడం భవిష్యత్ రాజకీయాల్లో ఎలాంటి పరిణామాలకు దారి తీస్తుందో అనే ఆందోళన సర్వత్రా వ్యక్తమవుతోంది...

## గ్రామం అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తాం

– మహిళా భవనానికి కృషి చేస్తాం

– సబితం నూతన సర్పంచ్ నూనె సరోజనురమేష్

పెద్దపల్లి,డిసెంబర్ 23(జనంసాక్షి) :



గ్రామం అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తాం పెద్దపల్లి ఎమ్మెల్యే సిహెచ్ విజయ రమణారావు, ఐటీ మంత్రి శ్రీధర్ బాబు , సహకారంతో మహిళా భవనానికి నిధులు మంజూరు చేపిస్తాం, అని పెద్దపల్లి మండలం సబితం గ్రామానికి చెందిన నూతన సర్పంచ్ నూనె సరోజన రమేష్ అన్నారు. ఆదివారం అధికారికంగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం గ్రామ ప్రజలతో మాట్లాడుతూ గ్రామంలో పలు అభివృద్ధి పనులపై తాను నిరంతరం కృషి చేస్తానని తనను నమ్మి విశ్వాసంతో ఓటు వేసి భారీమెజారిటీతో గెలిపించిన గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ప్రతి కుటుంబానికి అండగా ఉంటానని ఏ సమస్య వచ్చినా, ఏ ఆపద వచ్చిన తన దృష్టికి తీసుకువచ్చిన వెంటనే పరిష్కారం చేస్తానని తన వంతు సహాయ సహకారాలు కూడా అందిస్తానని తెలిపారు. సందర్భంగా నూతన సర్పంచ్ దంపతులను కుటుంబ సభ్యులు, స్నేహితులు, యువత , బంధువులు, పెద్దలు, ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడి, మహిళా సంఘాలు, ఘనంగా సన్మానించారు.పాలకవర్గంతో పాటు గ్రామపంచాయతీ ఆవరణలో చెట్లు నాటారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చుంచు సదయ్య, సామాజిక సేవకులు ఊదరీ లక్ష్మణ్, ప్రత్యేక అధికారి, సెక్రెటరీ, తదితరులు పాల్గొన్నారు.

## గ్లోబల్ తెలంగాణ అసోసియేషన్ మొదటి మెగా కన్వెన్షన్ పోస్టర్ ఆవిష్కరణ

పెద్దపల్లి,డిసెంబర్ 23(జనంసాక్షి) :



పెద్దపల్లి పట్టణంలోని గ్లోబల్ తెలంగాణ అసోసియేషన్ మెగా కన్వెన్షన్ పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా పెద్దపల్లి గ్లోబల్ అసోసియేషన్ చాప్టర్ అధ్యక్షుడు వేల్పురి సంపత్ రావు మరియు సెక్రెటరీ డాక్టర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ డిసెంబర్ 27 28 తేదీలలో హైదరాబాదులోని గండిపేట లో గల అక్షయ కన్వెన్షన్ ఘనంగా నిర్వహిస్తున్నారని. ఈ యొక్క కన్వెన్షన్ లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల చాప్టర్లో ఆవిష్కరించడం జరుగుతుందని అంతేకాకుండా ఇతర దేశాల నుండి ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొని తెలంగాణ వ్యాప్తంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం కొరకు ఈ యొక్క అసోసియేషన్ తోడ్పడుతుందని. ఈ యొక్క కార్యక్రమంలో గ్లోబల్ తెలంగాణ అసోసియేషన్ పెద్దపల్లి చాప్టర్ సభ్యులందరూ పాల్గొనవలసిందిగా కోరుచున్నాము అన్నారు .ఈ కార్యక్రమంలో గ్లోబల్ అసోసియేషన్ పెద్దపల్లి చాప్టర్ అధ్యక్షులు వేల్పురి సంపత్ రావు, సెక్రెటరీ డాక్టర్ వి.అశోక్ కుమార్ , బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ కంకటి శ్రీనివాస్ అతిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహావీర్ సింగ్ 7వ వర్ధంతి

పెద్దపల్లి,డిసెంబర్ 23(జనంసాక్షి) :

పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్ తండ్రి మహావీర్ సింగ్ 7వ వర్ధంతి సందర్భంగా, జూలపల్లిలోని వారి వ్యవసాయ క్షేత్రంలో గల మహావీర్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన రఘువీర్ సింగ్ వారి తనయుడు రణ్ వీర్ సింగ్ మరియు వారి కుటుంబ సభ్యులు.ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.



# గాయత్రి విద్యానికేతన్ విద్యార్థుల వన్ డే కిసాన్

పెద్దపల్లి,డిసెంబర్ 23(జనంసాక్షి) :



జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని పెద్దపల్లి గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులచే వన్ డే కిసాన్ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా, రైతులు మట్టిలోంచి పంటను ఎలా తీస్తారో విద్యార్థులకు అనుభవపూర్వకంగా తెలియజేయడానికి కనగర్తి గ్రామంలోని ఒక రైతుకు చెందిన వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు.అక్కడ విద్యార్థులు వరి నాట్లు ఎలా వేస్తారో ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. అక్కడ ఉన్న రైతులను ప్రశ్నిస్తూ వ్యవసాయ పనులు ఏ విధంగా సాగుతాయి, నాట్లు వేసే సరైన సమయం ఏమిటి, నారు వేసినప్పటి నుండి పంట చేతికి వచ్చేవరకు ఉన్న వివిధ దశలు, ఆ దశల్లో ఎదురయ్యే కష్టాలు వంటి అనేక విషయాలను వివరంగా తెలుసుకున్నారు.అక్కడి రైతులను శాల్వాలతో సత్కరించి, వారిచే కేక్ కట్ చేయించారు. అనంతరం "జై జవాన్ జై కిసాన్", "భారత్ మాతాకీ జై" అంటూ నినాదాలు చేశారు. వ్యవసాయ క్షేత్రంలో నాట్లు వేసిన తర్వాత విద్యార్థులు అక్కడే కూర్చొని భోజనం చేశారు. విద్యార్థులు రైతులు పడుతున్న కష్టాలను తమ మాటల్లో వ్యక్తపరుస్తూ, రైతులను గౌరవించాల్సిన అవసరాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని గాయత్రి విద్యానికేతన్ స్కూల్ కరస్పాండెంట్ అల్లంకి శ్రీనివాస్ ఏర్పాటు చేయగా, కరస్పాండెంట్లు రజనీ దేవి, కుమారస్వామి, అలాగే అలేఖ్య, ఆకుల అజయ్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన ఏకైక సంఘం ఏఐఎస్ఎఫ్

❍ రెండేళ్ల పాలనలో విద్యార్థుల హామీల అమలు ఒక్కటేది?

❍ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి

❍ ఘనంగా ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా 4వ మహాసభలు,పట్టణంలో విద్యార్థి మహా ప్రదర్శన ర్యాలీ

పెద్దపల్లి,డిసెంబర్ 23(జనంసాక్షి) :




భారతదేశానికి స్వాతంత్ర్యం కావాలని ఏర్పడి విద్యార్థులను చైతన్యం చేసి పోరాడిన ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని దేశంలో 90 సంవత్సరాలుగా విద్యార్థుల సమస్యల కోసం పోరాటాలు నిర్వహిస్తున్న చరిత్ర ఏఐఎస్ఎఫ్ కు ఉందని. మోడీ ప్రభుత్వం మతం పేరుతో రాజకీయం చేస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని, రేవంత్ రెడ్డి రెండేళ్ల పాలనలో విద్యార్థులకు ఇచ్చిన ఒక్క హామీని కూడా అమలు చేయలేదని, అందాల పోటీలకు ఉన్న నిధులు ,మెస్సీ తో ఫుట్ బాల్ ఆటపై ఉన్న శ్రద్ధ ,వాటికి ఉన్న నిధులు విద్యార్థులకు ఎందుకు లేవని, అన్నదాని సురేంద్ర ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.మంగళవారం ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా 4వ మహాసభ సందర్భంగా పట్టణంలో జూనియర్ కళాశాల గ్రౌండ్ నుండి కమాన్ చౌరస్తా మీదుగా ఎన్ఎస్ గార్డెన్స్ వరకు విద్యార్థి ప్రదర్శన ర్యాలీ నిర్వహించి అనంతరం ఏఐఎస్ఎఫ్ జెండాను మాజీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మార్వపురి సూర్య ఆవిష్కరించారు.జిల్లా మహాసభ సాయి ఆజాద్ అధ్యక్షతన జరిగగా ఈ మహాసభకు రాష్ట్ర అధ్యక్షుడు మణికంఠ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మణికంఠ రెడ్డి , ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బాలసాని లెనిన్ మాట్లాడుతూ దేశంలో మోడీ ప్రభుత్వం 11 ఏళ్ల పాలనలో విద్యార్థులను విస్మరించిందని దేశంలో విద్య ప్రవేటీకరణ, కార్పొరేటీకరణ, కాషాయికరణ చేయడానికి కుట్ర చేస్తుందని నూతన జాతీయ విద్యా విధానం పేరుతో విద్యారంగ మొత్తం నిర్వీర్యం చేస్తున్నారని, పాఠ్యాంశాల్లో మతపరమైన అంశాలను చేస్తూ చరిత్రను తొలగించే ప్రయత్నం చేయడాన్నీ విద్యార్థులు తిప్పి కొట్టాలని, విభజన హామీల ప్రకారం తెలంగాణకి పెద్దపల్లి కి రావాల్సిన నవోదయ పాఠశాల ఏర్పాటు కాలేదని, బిజెపి పార్టీ పెద్దపల్లి జిల్లాపై వివక్ష చూపుతుందని, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో విద్యార్థులకు అనేక హామీలు ఇచ్చి రెండేళ్ల పాలన ప్రజా విజయోత్సవ సంబరాలు నిర్వహిస్తున్నారని, రెండేళ్ల పాలనలో విద్యార్థులకు ఇచ్చిన ఒక హామీ కూడా ఎందుకు అమలు చేయలేదని, విద్యార్థినిలకు ఎలక్ట్రిక్ స్కూటీలు, విద్యార్థి ఇంటింటికి ఉచిత ఇంటర్నెట్, 5 లక్షల విద్య భరోసా కార్డు, మండలానికి ఇంటర్నేషనల్ పాఠశాల, యూనివర్సిటీ విద్యార్థులకు స్కాలర్షిప్ లు, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు ఏకకాలంలో విడుదల చేస్తామన్న హామీలు ఎందుకు అమలు చేయలేదని, రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి వద్ద విద్యాశాఖ ఉన్న గురుకులాలు సంక్షేమ హాస్టళ్ల సమస్యలకు నిలయంగా మారి విద్యార్థులు అనారోగ్య బారిన పడుతున్న ప్రభుత్వంలో చలనం లేదని, రేవంత్ రెడ్డికి అందాల పోటీలకు , మెస్సితో ఫుట్ బాల్ ఆటకు నిధులు, ఆటపై ఉన్న శ్రద్ధ విద్యార్థుల సంక్షేమంపై విద్యార్థి చదువులకు నిధుల కేటాయింపు పై లేదని,రాష్ట్రంలో విద్యార్థి సంఘాలకు ఎన్నికలు నిర్వహించి విద్య శాఖకు ప్రత్యేక మంత్రిని నియమించాలని,ప్రభుత్వం వెంటనే ఎన్నికల్లో విద్యార్థులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని లేనిపక్షంలో మంత్రులను ఎమ్మెల్యేలను ఎక్కడికక్కడ అడ్డుకుంటామని హెచ్చరించారు.ఈ మహాసభలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం, ఉపాధ్యక్షులు మొలుగూరి నితిలేష్, కోశాధికారి ఎల్కపల్లి సురేష్, కార్యవర్గ సభ్యులు మాతాంగి సాగర్, గుండ్ల లక్ష్మి ప్రసన్న, పల్లె హర్ష, సాయి అనుప్, సాయి తేజ, పూదరి సాయి, అభిషేక్, చైత్ర, మైథిలి, సాయి శరణ్య, వైశాలి తదితరులు పాల్గొన్నారు.



# ఆ అవ్వకు దిక్కెవరు..? సభ్య సమాజం ఎటు పోతుంది

**- మానవత్వం మరిచిన కుటుంబాలు**

**- ఓ వృద్ధురాలికి మాసం రోజుల నుండి చికిత్స అందిస్తున్న వైద్యులు**

**పెద్దపల్లి, డిసెంబర్ 23 (జనంసాక్షి) :**
పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో గత నెల రోజుల నుండి పెద్ద కాల్వల గ్రామానికి చెందిన శ్రీరాముల గట్టమ్మ (80) మతిస్థిమితం లేకపోవడంతో చలికి వణుకుతూ అల్లాడుతుండగా సేవా సంస్థకు చెందిన వారు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించగా సూపరిండెంట్ డాక్టర్ శ్రీధర్, ఆర్ ఎం ఓ విజయ్ కుమార్ వృద్ధురాలికి చికిత్స అందించాలని వైద్యులు నవీన్ , ప్రణయ్ , కీర్తి, అశ్వినీ, సాయి భవాని, సరిత లకు సూచించగా నెలరోజుల నుండి చికిత్స అందిస్తూ, వార్డు సిబ్బందితో నిత్యం అమ్మ కు సేవలందిస్తూ, సత్య సాయి సేవ ట్రస్ట్ నుండి భోజనం అందిస్తూ సేవ చేస్తున్నారని వైద్య సిబ్బంది తెలిపారు. గట్టమ్మను ఆదివారం లిజనం సాక్షిలి దిన పత్రిక జిల్లా ప్రతినిధి పలకరించగా నాకు ఇద్దరు కొడుకులు, ఇద్దరు కూతుర్లు, ఉండగా ఇద్దరు కొడుకులు కాలం చేశారని, ఇద్దరు కూతుర్లు, కోడండ్లు ఉన్నారని తెలిపింది. ఆ వృద్ధురాలికి కుటుంబ సభ్యులు ఎవరున్నా లేనట్లయి పోయింది. ఈ సమాజం ఎటు వెళు తుంది, మానవత్వం లేకుండా కనీ పెంచిన తల్లిదండ్రులకు వృద్ధాప్యం రావడంతో ఎవరు చేరదీయకుండా రోడ్డు పై వదిలేయడం తో సఖి సెంటర్, ఆయా సేవా సంస్థలు చేరదీసి కడుపునిండా అన్నం పెట్టి, వస్త్రాలు తొడిగి ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించగా మానవత్వంతో చేరదీసి వైద్యం అందిస్తూ ఆరోగ్యం కాపాడుతున్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక ఎమ్మెల్యే సిహెచ్ విజయ రమణారావు



ప్రత్యేక చొరవతో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శ్రీధర్ నేతృత్వంలో ఆధునిక పరికరాలతో జిల్లా ప్రజలకు వివిధ రకాల రోగాలను నయం చేస్తూ, ప్రభుత్వ వాహనంతో నడవలేని స్థితి లో ఉన్న పేషెంట్లకు పరీక్షల నిమిత్తం అక్కడే అందుబాటులో ఉన్న వాహనం తో అన్ని రకాల సేవలందిస్తూ ఉన్నారు .ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు వైద్య సిబ్బంది ప్రైవేట్ హాస్పిటల్ కు దీటుగా ఎప్పుడు లేని విధంగా సేవలందిస్తున్నారని పలువురు అభిప్రాయపడుతున్నారు.

వైద్య సిబ్బంది కి హాట్సాఫ్.
జనం సాక్షి లిదిన పత్రిక జిల్లా ప్రతినిధి.



## భక్తులతో కిటకిటలాడిన బద్ధి పోచమ్మ ఆలయం

**- బోనంతో బారులుదీరిన భక్తులు**

**వేములవాడ, డిసెంబర్ 23 (జనంసాక్షి):**
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి అనుబంధ దేవాలయమైన బద్ది పోచమ్మ ఆలయం మంగళవారం భక్తులతో కిటకిటలాడింది. సోమవారం భక్తులు భీమన్న ను దర్శించుకుని మంగళవారం రోజున బద్ది పోచమ్మకు బోనాలు సమర్పించడం ఆనవాయితీ.మేడారం సమ్మక్కసారక్క జాతరకు వెళ్లడానికి ముందు ఆనవాయితీ ప్రకారం సోమవారం తమ ఇష్టదైవమైన రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్న వేలాది మంది భక్తులు మంగళవారం బద్ది పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు తెల్లవారుజామునే భక్తిశ్రద్ధలతో నైవేద్యం వండి బోనం తయారుచేసి ఊరేగింపుగా ఆలయం వద్దకు చేరుకున్నారు. బద్ది పోచమ్మ అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భారీ సంఖ్యలో జనం తరలి రావడంతో క్యూ లైన్లు కిక్కిరిసిపోయాయి.

# అబద్ధాలు ఆపి అభివృద్ధిపై శ్రద్ధ పెట్టండి

**◆ టిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు వ్యాఖ్యలు**



**వేములవాడ, డిసెంబర్ 23 (జనంసాక్షి):**
వేములవాడ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యలపై స్థానిక శాసన సభ్యులు తీరును బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు తీవ్రంగా నిలదీశారు.ఆయన ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో పరస్పర గౌరవం ఉండాలని, బాధ్యతాయుతమైన పదవిలో ఉన్నప్పుడు భాషపై నియంత్రణ అవసరమని సూచించారు. గెలిచిన రెండు సంవత్సరాల కాలంలో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి ఏంటని ప్రశ్నిస్తూ, గతంలో హామీ ఇచ్చిన మోతుకురావుపేట, చందుర్తి రోడ్డు పనులు ఇప్పటికీ పురోగతిలో లేకపోవడాన్ని తప్పుబట్టారు. ముంపు గ్రామాల నిర్వాసితులకు ఇస్తామన్న ఐదు లక్షల నాలుగు వేల రూపాయల పరిహారం ఏమైందని, ఆరు నెలల్లో ఇస్తామన్న హామీ రెండు ఏళ్లు గడుస్తున్నా ఎందుకు నెరవేరలేదని ప్రశ్నించారు. రాజన్న ఆలయ అభివృద్ధి పేరుతో గుడిని మూసివేసే ఆలోచనను విరమించుకోవాలని, శివరాత్రి పండుగ తర్వాత భక్తులకు ఇబ్బంది కలగకుండా పనులు ప్రారంభించాలని హితవు పలికారు. ఆలయ అభివృద్ధికి సంబంధించిన పూర్తి ప్లాన్లు, నిధుల లభ్యత,కాలపరిమితిపై ప్రజలకు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇరిగేషన్ ప్రాజెక్టుల విషయంలో అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని, కలికోట సూరమ్మ ప్రాజెక్టు పెండింగ్ పనులపై తప్పుడు లెక్కలు చెబుతున్నారని విమర్శించారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీలో అర్హులైన వారందరికీ న్యాయం చేయాలని, కేవలం ఫోటోలకు పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను పరిష్కరించడంపై దృష్టి సారించాలని చల్మెడ కోరారు. భీమన్న ఆలయం వద్ద భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో విఫలమయ్యారని, ఇకనైనా అబద్ధపు ప్రచారాలు ఆపి నియోజకవర్గ బాగు కోసం పనిచేయాలని సూచించారు.

# నల్లబ్యాడ్జీలతో కార్మిక వర్గం నిరసన..

**యాజమాన్య వైఖరిపై మండిపడ్డ ఎల్లాగౌడ్..**



**గోదావరిఖని, జనంసాక్షి :**
సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను తూతూమంత్రంగా జరిపేందుకు నిధులను కుదించడం పై యాజమాన్య వైఖరిపై సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఉపప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్ మండిపడ్డారు.మంగళవారం అర్జీ.వన్ ఏరియాలోని గనులు, డిపార్ట్మెంట్, ఓసిపి లలో గుర్తింపు సంఘం (ఏఐటియుసి) పిలుపు మేరకు బ్రాంచి ఆఫీస్ బేరర్స్,పిట్ కార్యదర్శులు కార్మికులకు నల్లబ్యాడ్జీలు పెట్టి ఆవిర్భావ దినోత్సవ వేడుకలపై సింగరేణి యాజమాన్యం తీరుపై నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన గోదావరిఖని భాస్కర్‌రావు భవన్‌లో జరిగిన ఏఐటియుసి ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణలో ఉన్న ఏకైక ప్రభుత్వ రంగ సంస్థ కన్నతల్లి లాంటి సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు చేయలేని దుస్థితిలో యాజమాన్యం ఉండడం బాధాకరమని కార్మిక వర్గం ఆందోళన వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు.సింగరేణి లో ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించే ఆవిర్భావ దినోత్సవం చేయకపోవడం 135 ఏళ్ళ చరిత్రలో మొదటిసారని ఆయన అన్నారు. సంస్థలో డబ్బులు లేవని సాకు చూపుతూ, నిరుత్సాహంతో, సింగరేణి యాజమాన్యం సంస్థ యొక్క ఆవిర్భావ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించక పోవడం కేవలం జిఎం కార్యాలయాల వరకే పరిమితం చేయడం సరైంది కాదని ఆయన అన్నారు. సింగరేణి కార్మికుల కష్టార్జితాన్ని సంస్థ పరిరక్షణ కోసం, కార్మికుల సంక్షేమం కోసం ఖర్చు చేయకుండా గత కొద్ది రోజుల క్రితం అప్పనంగా 10 కోట్ల రూపాయలు పుట్ బాల్ క్రీడాకారుడు మెస్సీ తో పాటు ముఖ్యమంత్రి తో ఆడిన ఆటలకు ఇచ్చిన యాజమాన్యం,దానికి ఒత్తిడి తెచ్చిన ప్రభుత్వం మన సింగరేణి ఆవిర్భావ దినోత్సవం కు నిధులు మంజూరు చేయకపోవడంతో ఆగ్రహంతో గని కార్మికులు యాజమాన్యం నిర్వహించిన ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపి కార్మిక వర్గ ఐక్యతను ఇటు యాజమాన్యానికి,అటు ప్రభుత్వానికి,హెచ్చరిక జారీ చేశారని ఆయన అన్నారు. కాగా ఈ నిరసన కార్యక్రమం లో భాగంగా ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం జిడికె 11వ ఇంక్లైన్‌లో జిడికె 2వ ఇంక్లైన్ లో సహాయ కార్యదర్శి రంగు శ్రీను, ఓసిపి-5లో బ్రాంచి ఉపాధ్యక్షులు మాదన మహేష్, సిద్దమల్ల రాజు మాట్లాడగా,ఈ నిరసన కార్యక్రమంలో ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి ఆఫీస్ బేరర్స్, పిట్ కార్యదర్శులు సిర్ర మల్లికార్జున్, మిట్ట శంకర్, బోగ సతీష్‌బాబు, మానాల శ్రీనివాస్, పొన్నాల వెంకటయ్య, కారంపూరి వెంకన్న, గుర్రం ప్రభుదాస్, నాయిని శంకర్, బలుసు రవి, దొంత సాయన్న, బుడిమె సమ్మయ్య, రెడ్డి వెంకటస్వామి, ఇజ్జగిరి రాజు, దాసరి శ్రీనివాస్, ఎం.సత్యనారాయణ, దాసరి అనిల్, వేముల అశోక్, గొడిశల నరేశ్, చెప్యాల భాస్కర్, పొన్నం రంజిత్, చంద తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం న్యాయవాదిగా రేగుల రాజ్ కుమార్



**వేములవాడ, డిసెంబర్ 23(జనంసాక్షి):**
తెలంగాణ హైకోర్టు భారత కేంద్ర ప్రభుత్వం తరఫున వాదించేందుకు వేములవాడ పట్టణానికి చెందిన న్యాయవాది రేగుల రాజ్ కుమార్ కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ నియామకం చేశారు. ఈ పదవి లో మూడేళ్లపాటు కొనసాగుతారనీ రేగుల రాజ్ కుమార్ హైకోర్టు న్యాయవాదిగా 2016నుండి కొనసాగుతున్నారు. దాంతోపాటు వివిధ బ్యాంకు లీగల్ అడ్వైజర్ గా పనిచేయడంతో పాటు పలు ఆర్గనైజేషన్ లో కూడా లీగల్ అడ్వకేట్ గా కొనసాగుతున్నారు. ఈ నియామకానికి సహకరించిన కేంద్ర హెూంశాఖ సహాయం మంత్రి బండి సంజయ్ కుమార్ , రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ గోకుల్ రామారావు, బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపన్న కి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వేములవాడ వస్తవుడైన రేగుల రాజ్ కుమార్ ను పట్టణ బిజెపి అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్, బిజెపి నాయకులు అభినందించారు.

# ఘనంగా ముందస్తు క్రిస్మస్ సంబరాలు

**వేములవాడ, డిసెంబర్ 23(జనంసాక్షి)**
వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాంతినగర్ నిర్మల పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ సంబరాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రేవ్ ఫాదర్ తుమ్మ సునీల్ ఫాదర్ బాస్కో పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు క్రమ శిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ క్యాస్పర్, ప్రిన్సిపాల్ అరసి, వైస్ ప్రిన్సిపల్ తవమని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# 24 గంటల్లో బేషరత్తుగా క్షమాపన చెప్పాలి..

◆ కాంగ్రెస్ నాయకుల ఇంటి ముందు చాకిరేవు పెడతాం.. ◆ రామగుండం కార్పొరేషన్ రజక సంక్షేమ సంఘం నేతలు..



గోదావరిఖని, జనంసాక్షి :
రజక కులాన్ని అవమానించిన కాంగ్రెస్ నాయకుడు యుగేందర్ 24 గంటల్లో భేషరతుగా క్షమాపణ చెప్పాలని రామగుండం రజక సంక్షేమ సంఘం నేతలు డిమాండ్ చేసారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నియోజకవర్గంలోని కూల్చివేతలపై బీఆర్ఎస్ నాయకుడు కౌశికహరి వ్యాఖ్యల నేపథ్యంలో కాంగ్రెస్ నాయకుడు యుగేందర్ మాట్లాడుతూ చాకలి సదువు చదువుకున్నావా అంటూ వ్యాఖ్యానించారని పోపోద్రిక్తుల య్యారు. దీనిపై భగ్గుమన్న రజక సంక్షేమ సంఘం రజకులను కించపరిచే విధంగా సోషల్ మీడియాలో మాట్లాడిన యుగేందర్ రజక జాతికి తక్షణమే క్షమాపణ చెప్పాలన్నారు. సమాజంలోని అందరూ ఇంటి ఆడబిడ్డల్లా గౌరవిస్తారని గుర్తుచేసారు. కాంగ్రెస్ నేతలు పైవిధంగా అవమానించడం సరికాదన్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతం ఇదేనా అని ప్రశ్నించారు. వీరనారి చాకలి ఐలమ్మ స్ఫూర్తితో రజక జాతిలోనూ ఉన్నత విద్యను అభ్యసించిన వారెందరో ఉన్నారని గుర్తు చేసారు. చాకలి వాళ్లకు చదువు రాకూడదా అని ప్రశ్నించారు. విలేకరుల సమావేశంలో సంఘం అధ్యక్షులు బండి లక్ష్మణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ దేవయ్య, రాగుల రవీందర్, పైడి రాజయ్య, బిజిగిరి వెంకటరాజం, మామిడి కుమార్, పైడిపల్లి శ్రీనివాస్, మామిడి పోశం, మామిడి మహేందర్, ఎలా బోతారం సదానందం, పొన్నం సాది, నగునూరు రాజేశం, సురేష్ తదితరులు ఉన్నారు.

# రాజమ్మకు నివాళులర్పించిన సీపీఐ నాయకులు..



గోదావరిఖని, జనంసాక్షి :
భారత కమ్యూనిస్ట్ పార్టీ (సిపిఐ) అనుబంధ జాతీయ మహిళా సమాఖ్య రామగుండం నగర సమితి ఉపాధ్యక్షురాలు కొత్తూరు రాజమ్మ ఆకస్మిక మరణం పట్ల సిపిఐ నగర సమితి నివాళులు అర్పించడం జరిగిందని సిపిఐ నగర కార్యదర్శి కనకరాజు పేర్కొన్నారు. మంగళవారం ఆమె మరణ వార్త తెలిసిన వెంటనే పార్టీ శ్రేణులు వారి ఇంటికి వెళ్ళి రాజమ్మ పార్థీవ దేహంపై పార్టీ పతాకాన్ని కప్పి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజమ్మ మరణం పార్టీకి మహిళా సమాఖ్యకు తీరని లోటని పేర్కొన్నారు. ఆమె మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నివాళులు అర్పించిన వారిలో సిపిఐ ప్రజా సంఘాల నాయకులు తాళ్ళపెల్లి మల్లయ్య, మాటేటి శంకర్, తొడుపునూరి రమేశ్ కుమార్, ఎర్రల రాజయ్య, పడాల కనకరాజు, గంగారపు చంద్రయ్య, దుబాసి రేణుక, భాగ్యలక్ష్మి, నర్మద, ఆసాల నవీన్ తదితరులు ఉన్నారు.

# 'ఖని'లో ఎంఎచ్ఎస్ డాక్టర్ వాణిశ్రీ పర్యటన..



గోదావరిఖని, జనంసాక్షి :
జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్‌కుమార్ ఆదేశాల మేరకు ప్రోగ్రామ్ అధికారి (ఎంఎచ్ఎన్) డాక్టర్ వి.వాణిశ్రీ గోదావరిఖని పరిధిలోని స్కానింగ్ కేంద్రాలు గల ప్రైవేట్ ఆసుపత్రులు శ్రీసాయి చిల్డ్రన్ హాస్పిటల్ అండ్ స్కానింగ్ సెంటర్, లోటస్ స్కానింగ్ సెంటర్, అనిల్ డయాగ్నొస్టిక్ కేంద్రం, శ్రీఅదితి మెటర్నిటీ అండ్ జనరల్ నర్సింగ్ హోమ్, శ్రీఆదిత్య సిటీ స్కాన్ సెంటర్, లక్ష్మీవేణి హాస్పిటల్‌లను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్కానింగ్ డేటా, ఫారం-ఎఫ్, సంబంధిత రికార్డులను పరిశీలించిన డాక్టర్ వాణిశ్రీ, గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ చేయడం ప్రీ-కన్సెప్షన్ అండ్ ప్రీ-నాటల్ డయాగ్నోస్టిక్ టెక్నిక్స్ చట్టం-1994 ప్రకారం చట్టవిరుద్ధమని స్పష్టం చేశారు. పుట్టబోయే పిల్లలు ఆడ అయినా, మగ అయినా సమానమే అన్న భావన ప్రజల్లో పెంపొందాలన్నారు. వాణిశ్రీ వెంట డిప్యూటీ మాస్ మీడియా అధికారి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# కూల్చిన చోట నిర్మాణం చేపట్టాలి..

## బీజేపీ జిల్లా అధ్యక్షులు సంజీవరెడ్డి..



గోదావరిఖని, జనంసాక్షి :
రామగుండం నియోజకవర్గంలో అరాచకపాలన నడుస్తుందని, ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా రోడ్లపై వ్యాపారం చేసుకుంటున్న వ్యాపారులపై స్థానిక ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్ జులుం ప్రదర్శిస్తూ జీవితాలతో చెలగాటం ఆడుతున్నాడని, ఎటువంటి ఆధారం లేక సింగరేణి సంస్థ ద్వారా పట్టా పొంది దుకాణం నిర్మించుకుంటే కేవలం 10 ఫీట్లు వెనుకకు జరగమని నోటీసు ఇచ్చిన మున్సిపల్ అధికారులు ఆకస్మాత్తుగా దుకాణం కూల్చివేయడం, వెనువెంటనే బానిస కాంగ్రెస్ నాయకులు భయభ్రాంతులకు గురి చేస్తూ బెదిరింపులకు పాల్పడడం..రాత్రికి కాంగ్రెస్ గుండాలను పంపి మొత్తం దుకాణం కూల్చివేయించడం మక్కాన్‌సింగ్ పిచ్చికి పరాకాష్ట అని సంజీవరెడ్డి అన్నారు. మంగళవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో కూల్చివేసిన మల్లేశ్ ఇంటిని సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన 2 సంవత్సరాల నుండి 2000కు పైగా కాయకష్టం చేసి సింగరేణి పట్టా పొందిన దుకాణాలు, గృహాలను కూల్చడం రాష్ట్రంలో ఎక్కడ జరగలేదని అన్నారు. అభివృద్ధి పేరుతో చిరువ్యాపారుల పొట్టకొడుతున్న మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్ చరిత్ర తెలుసనీ, పాపమని నీకు ఓటేస్తే ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నాడని, గతంలో కూడా మైసమ్మ గుడులను కూల్చి తప్పిదం చేసావని, తప్పును ఒప్పుకుని గుడులను వెంటనేనిర్మిస్తామని చెప్పిన మక్కాన్‌సింగ్ అసలు రూపం బయటపడుతుందని అన్నారు. కూల్చినచోటే మళ్ళీ నిర్మాణం చేసేంతవరకు బీజేపీ మల్లేష్‌గౌడ్ కుటుంబానికి అండగా ఉండి పోరాటం చేస్తుందని, కూల్చిన ఇతర చోట్ల కూడా మళ్లీ నిర్మాణాలు చేపట్టాలని, బీజేపీ ఉద్యమం ఆగదని అన్నారు.
ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోమల్ల మహేష్, జిల్లా ఉపాధ్యక్షులు సొదరి మహేందర్, శనిగరపు రమేష్, నాయకులు నల్ల మనోహర్‌రెడ్డి, కొండపర్తి సంజీవ్, జక్కుల నరహరి, పిడుగు కృష్ణ, మండలాల అధ్యక్షులు ఐత పవన్‌కుమార్, గుండబోయిన భూమయ్య, మిట్టపల్లి సతీష్, అపర్ణ, సిలివేరి అంజి, చెన్నూరి రమేష్, పంగ రవి, శ్యామ్ పటేల్, మల్లిక్, జనగామ శివరాం, మేరుగు శ్రీనివాస్, ఆడెపు కార్తీక్, మీస హరీష్, ఇరుగురాల శివ కుమార్, చిరంజీవి, తదితరులతో పాటు బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..

## ఆర్‌జీ-1 జీఎం లలిత్‌కుమార్..



గోదావరిఖని, జనంసాక్షి :
సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు-2025 సందర్భంగా మంగళవారం జీఎం కార్యాలయ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జీఎం డి.లలిత్‌కుమార్, సేవా అధ్యక్షురాలు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా సింగరేణి పతాక ఆవిష్కరణ చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ ఆర్‌జీ-1ఏరియాలో పనిచేస్తున్న సింగరేణీయులకు, సూపర్‌వైజర్లకు, అధికారులకు, యూనియన్ ప్రతినిధులకు, సింగరేణి ప్రభావిత ప్రాంత ప్రజలకు, పురజనులకు వారి కుటుంబ సభ్యులందరికి సింగరేణి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఉత్పత్తి.. ఉత్పాదకతను పెంచడానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని, పట్టుదల, అంకితభావం, క్రమశిక్షణతో పనిచేస్తూ రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలని, ప్రమాదాలు లేని సింగరేణిగా తీర్చిదిద్దాలని, తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ సంస్థల్లో సింగరేణి సంస్థ అగ్రగామిగా నిలవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఉత్పత్తిలో సింగరేణిలో ఆర్‌జీ-1 ఏరియా మొదటి స్థానం రావడానికి అందరి సమిష్టి కృషి వుందని, మునుముందు కూడా నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని, రక్షణ పట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ ఉత్పత్తి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా నీటిశుద్ధి కొరకు 17 ఎంఎల్‌డీ సామర్థ్యంలో నిర్మిస్తున్న ఎస్‌టీపీల పనులు త్వరగా పూర్తి అవుతాయని తెలిపారు. ఆలాగే బొగ్గు రంగంలోనే కాకుండా ఇతరత్ర రంగములలో ( థర్మల్ పవర్ మరియు సోలార్ ప్రాజెక్ట్, కీలక ఖనిజాలు) నూతన అవిష్కరణలతో అంకురార్పణ చేయనున్నదని తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉద్యోగులకు సన్మానం, ఉత్తమ గృహాల ఎంపిక వెల్ బేబి షో లో ఎంపికైనా మరియు వివిధ ఆటల పోటీలలో గెలుపొందిన వారికీ బహుమతుల ప్రదానోత్సవం చేయడం జరిగినది. ఈ సందర్భంగా వివిధ పాటశాలల విద్యార్థులు, సేవా సభ్యులచే కన్నుల పండువగా పలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జీఎం (క్వాలిటి) ఆర్జీ రీజియన్ సుజాయి ముజుందార్, అధికారుల సంఘం అధ్యక్షుడు బి.మల్లేష్, యస్ఓటు జియం చంద్రశేఖర్, ఎసియంవో డాక్టర్ అంబిక, ఎజియం రాం మోహన్ రావు, ఆంజనేయులు, నాగేశ్వరరావు, ప్రాజెక్ట్ అధికారి, రమేష్, ఎజంట్స్ చిలుక శ్రీనివాస్, యల్ రమేష్, అధికారులు వరప్రసాద్, జితేందర్‌సింగ్, కర్ణ, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, డివై పియం వేణు, సీనియర్ పిఓలు, శ్రావణ్‌కుమార్, హనుమంత రావు, ఫిరోజ్‌ఖాన్, అన్ని గనులు, డిపార్ట్ మెంట్ల ఉన్నతాధికారులు, మేనేజర్లు, సంక్షేమాధికరులు, సేవా సెక్రెటరి బీనాసింగ్, సభ్యులు, లేడిస్ క్లబ్ సెక్రెటరీ శిరీష, సేవా సభ్యులు, లేడిస్ క్లబ్ సభ్యులు ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఖబర్దార్ కౌసిక హరి..

◆ సోయి ఉండే మాట్లాడుతున్నవ..
◆ ఆత్మపరిశీలన చేసుకో..నీ స్థాయి ఏమిటో..
◆ కాంగ్రెస్ కన్నెర్ర చేస్తే రామగుండంలో ఉండవు..
◆ హెచ్చరించిన మాజీ కార్పొరేటర్ సనాఫక్రుద్దిన్..



**గోదావరిఖని, జనంసాక్షి :**
ఖబర్దార్ కౌసిక హరి..సోయి ఉండే మాట్లాడుతున్నవ.. ఆత్మపరిశీలన చేసుకో..నీ స్థాయి ఏమిటో..కాంగ్రెస్ కన్నెర్ర చేస్తే రామగుండంలో ఉండవని కాంగ్రెస్ మాజీ కార్పొరేటర్ సనాఫ క్రుద్దిన్ హెచ్చరించారు.గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌ను విమర్శించే స్థాయా నీది.. నీ పతనం మొదలైందని సనాఫక్రుద్దిన్ అన్నారు. ప్రజల చేత ఎన్నుకున్న ప్రజాప్రతినిధిగా రాజ్‌ఠాకూర్‌ను ఇష్టం వచ్చినట్టుగా మాట్లాడటం నీ అవివేకానికి నిదర్శనమని సనాఫక్రుద్దిన్ పేర్కొన్నారు.జీడినగర్‌లో రెండు ఎకరాల భూకబ్జాకు పాల్పడలేదా అని సనాఫక్రుద్దిన్ ప్రశ్నించారు.టీఆర్ఎస్‌లో ముగ్గురు నాయకులున్నారని..వారిలో ఎవరికి టికెట్ వస్తుందో తెలియని పరిస్థితి ఉందన్నారు.ఎగిరెగిరి ఎగసిపడుతున్న కౌసిక హరికి పతనం మొదలైందన్నారు.శాసనసభ్యునిగా రామగుండం అభివృద్ధికి ఆహర్నిశలు కృషి చేస్తున్న మక్కాన్‌సింగ్‌ను విమర్శించేస్థాయా నీది అని పేర్కొన్నారు.రామగుండంలో 100కోట్ల రూపాయలతో రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ లైట్లు తదితర అభివృద్ధి కార్యక్రమాలు నీ కళ్లకు కనబడటంలేదా అని ఆమె ప్రశ్నించారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ మహిళా నాయకురాళ్లు రజిత, రాజేశ్వరి, సత్యమ్మ, రేవతి, ఇర్ఫాన్, నసీమా, రుక్సానా, శ్యామల, సల్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఎగ్లాస్పూర్ సర్పంచ్‌గా జూపాక మమత గెలుపు ప్రజా విజయం..

◆ ప్రజా సమస్యల పరిష్కారానికి ఉద్యమిస్తాం.. ◆ ఆదర్శవంతమైన పాలన అందిస్తాం..



**రామగుండం, జనంసాక్షి :**
అంతర్గాం మండలంలో సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపంథా ఆధ్వర్యంలో గ్రామ సర్పంచిగా గెలుపొందిన జూపాక మమత, పెద్దంపేట గ్రామంలో వార్డు సభ్యులుగా గెలుపొందిన కామ్రేడ్ మాలెం తిరుపతి, కామ్రేడ్ ఆరుముల్ల సృజన్‌కుమార్‌ను పార్టీ ఆధ్వర్యంలో శాలువా కప్పి సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్,జిల్లా సహాయ కార్యదర్శి గుజ్జుల సత్యనారాయణరెడ్డి, పెద్దపల్లి డివిజన్ కార్యదర్శి తోకల రమేష్ అంతర్గా మండల కార్యదర్శి గుమ్మడి వెంకన్న మాట్లాడుతూ ఎన్నికల్లో గెలిచిన ఓడిన ప్రజా సమస్యలపై గొంతును వినిపిస్తూనే ఉంటామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఉద్యమాలు కొనసాగిస్తూనే ఉంటాం. ఎన్నికల్లో ఓడినంత మాత్రాన కృంగిపోము. గెలిచినంత మాత్రాన విరవేగిపోము. అంతర్గాం మండలంలో పార్టీ గెలిచినచోట ఆదర్శవంతమైన పాలనను ప్రజలకు అందిస్తాం. ఆదర్శ గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దుతాం. విప్లవ శ్రేణులంతా ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఎప్పటికప్పుడు ఉద్యమాలకు సిద్ధంగా ఉండాలని ప్రజా ప్రతినిధులుగా ఎన్నికైన పార్టీ నేతలు పార్టీ విస్తరణకు, పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని మండలంలో బలమైన శక్తిగా మాస్ లైన్ ఎదిగే విధంగా ఉండాలని పిలుపునిచ్చారు. రాబోయే జెడ్పిటిసి,ఎంపిటిసి ఎన్నికలకు పార్టీ శ్రేణులంతా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జూపాక శ్రీనివాస్, గుజ్జుల సత్యనారాయణ రెడ్డి, తోకల రమేష్, గుమ్మడి వెంకన్న,గొల్లపల్లి చంద్రయ్య ఈసంపల్లి రాజేందర్, ఆడేపు శంకర్, కోడిపుంజుల లక్ష్మి, పుల్లూరి నాగభూషణం,ఎగ్లాస్పూర్ గ్రామ వై సర్పంచ్ జూపాక మమత, వార్డు మెంబర్లు మాలెం తిరుపతి, ఆరుముళ్ళ సృజన్ కుమార్, తీగుట్ల నవీన్, దేవేందర్, తుళ్ల గట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

# 6 కోట్ల రూపాయలతో సుల్తానాబాద్ పట్టణ,రోడ్ల అభివృద్ధి!

ముందుగా తారు రోడ్డు నిర్మాణం చేపట్టి దశలవారీగా డివైడర్ సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేపడుతామని అనంతరం ఐలాండ్స్ ఏర్పాటు. చేపడతామని తెలిపారు. గత తొమ్మిది సంవత్సరాల కాలంలో అప్పటి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి సుల్తానాబాద్ మండలంపై సవతి తల్లి ప్రేమను చూపారని,ఇక్కడ అభివృద్ధిని విస్మరించి, గతంలో పాత తాలూకా గా ఉన్న ఈ ప్రాంతంలో నీ కార్యాలయాలను సైతం తరలించుకు పోయారని ధ్వజమెత్తారు.పోస్టుమార్టం తో పాటు అప్పటి ఎమ్మెల్యే గీట్ల ముకుంద రెడ్డి ఈ ప్రాంతంలో పాత తాలూకా గా గుర్తించి 1989-90 లో రెండు ఎకరాల స్థలం కేటాయించి ఐసిడిఎస్ కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తే దానిని తరలించకపోవడం సిగ్గుచేటు అన్నారు. స్థానిక ఐబి కార్యాలయంలో ఆర్ అండ్ బి డి ఈ ఆఫీస్ విద్యార్థుల డిస్టెన్స్ సర్టిఫికెట్ కోసం ఏర్పాటు చేస్తే దానిని తరలించారని అన్నారు. ఇలా మండలంలో అనుకూలంగా ఉన్న అన్ని కార్యాలయాలను తరలించాలని పేర్కొన్నారు. ఐబి ఇరిగేషన్ త్రాగునీటి ఆర్డబ్ల్యూఎస్ సెక్షన్ కార్యాలయం నిర్వీర్యం చేశారని అన్నారు. గతంలో ఎమ్మెల్యేలుగా ఉన్న గిట్ల ముకుంద రెడ్డి, బిరుదు రాజమల్లు ఈ ప్రాంతంపై అమితమైన ప్రేమను చూపి కార్యాలయాలను తీసుకువచ్చి ఏర్పాటు చేస్తే, దాసరి మనోహర్ రెడ్డి వాటిని తరలించుకుపోయారని అన్నారు. రానున్న రోజుల్లో సుల్తానాబాద్ పట్టణాన్ని అతి సుందరంగా తీర్చిదిద్దామని గతంలో పాత జెండా చౌరస్తా నుండి సిసి రోడ్లను ఏర్పాటు చేయడం జరిగిందని మిగిలి ఉన్న పోలీస్ స్టేషన్ ఏరియా గజ బీన్ కార్ జగన్, హజారుద్దీన్ ఆస్పటల్ ఏరియా వడ్డెర కాలని, మేరావాడ, తదితర కాలనీలలో రోడ్లను పూర్తి చేపడతామని అలాగే పాత రహదారి సుద్దాల, రేగడి మద్ది కుంట, మియాపూర్, తదితర గ్రామాలకు వెళ్లే రోడ్డున సైతం పూర్తి చేస్తామని పేర్కొన్నారు. దాదాపు సంవత్సరం కాలంలో ఈ రోడ్లన్నీ పూర్తిచేస్తే సుల్తానాబాద్ 90% అభివృద్ధి పూర్తయితుందని పేర్కొన్నారు. అంతేకాకుండా,14 నుండి 15 కోట్ల రూపాయలతో అమృత 2.0 లో పెద్ద వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపట్టి పైప్లైన్ల పనులు చేస్తున్నామని త్వరలోనే త్రాగునీటి సమస్యను సైతం పూర్తిగా తొలగించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. హైదరాబాద్ రోడ్లను తలపించే విధంగా సుల్తానాబాద్ మండల కేంద్రంలో రోడ్ల నిర్మాణాన్ని చేపడుతున్నామని అభివృద్ధిలో రాజీ పడే ప్రసక్తే లేదని నాణ్యతతో కూడిన రోడ్ల నిర్మాణం చేపట్టి సుల్తానాబాద్ ను అతి సుందరంగా తీర్చిదిదెందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. రోడ్డు వెడల్పు కార్యక్రమంలో ఇండ్లు కోల్పోయి సహకరించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, మాజీ సింగిల్ విండో చైర్మన్,శ్రీగిరి శ్రీనివాస్, గాజుల రాజమల్లు, సాయిరి మహేందర్, వేగోళం అబ్బయ్య గౌడ్, చిలుక సతీష్, బిరుదు కృష్ణ, పన్నాల రామున్న,మూస్త్యాల రవీందర్, నీరుకుల్ల ఉపసర్పంచ్ దాసరి సతీష్,అమిరిశెట్టి రాజలింగం, అమీరిశెట్టి తిరుపతి, ఉస్తెం గణేష్, మహమ్మద్ రఫీక్, కందుకూరి ప్రకాష్ రావు, దున్నపోతుల రాజయ్య, గాదాసు రవీందర్, తొర్రి కొండప్రభాకర్, ఫరూక్, చింతల రాజు, నోముల శ్రీనివాస్ రెడ్డి, మోబిన్,లతోపాటు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పలువురు పాల్గొన్నారు.




# కృష్ణవేణి పాఠశాలలో రైతు దినోత్సవం..

**గోదావరిఖని, జనంసాక్షి :**
స్థానిక మార్కండేయకాలనీలోని కృష్ణవేణి పాఠశాలలో రైతు దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల డైరెక్టర్ మంజుల-శ్రీనివాస్‌రెడ్డి, ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు రైతుల వేషధారణలో పాల్గొని రైతుల జీవితం,వారి కష్టాలు,వ్యవసాయ ప్రాముఖ్యతను అందరికీ చక్కగా వివరించారు. ఈ సందర్భంగా ప్రసంగాలు, కవితలు, నాటికల ద్వారా రైతుల సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ మంజుల-శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ రైతులు దేశానికి అన్నదాతలని,వారి శ్రమను గౌరవించడం మన అందరి బాధ్యత అని తెలిపారు. ఆహారాన్ని వృథా చేయకుండా రైతుల కృషిని గౌరవించాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో రైతుల పట్ల గౌరవ భావన వ్యవసాయంపై అవగాహన పెరిగిందని ఉపాధ్యాయులు తెలిపారు.

# సమ్మక్క సారలమ్మ జాతర షీల్డ్ టెండర్క్కు బహిరంగ వేలం ప్రకటన

## సద్వినియోగం చేసుకోవాలి ఈవో శంకర్

**సుల్తానాబాద్, డిసెంబర్ 23(జనంసాక్షి) :**
మండలంలోని నీరుకుల్లా వేగురుపల్లి శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర ఈనెల 28 నుండి 31 వరకు నిర్వహించ సందర్భాన్ని పురస్కరించుకొని, 2025-2026 సంవత్సరానికి గాను వివిధ రకాల వస్తువుల షీల్డ్ టెండర్ బహిరంగ వేలం ప్రకటన ను సద్వినియోగం చేసుకోవాలని ఆలయ కార్య నిర్వహణ అధికారి శంకర్ తెలిపారు. ఈనెల 29న జరిగే వేలంలో పాల్గొను వారు, కొబ్బరికాయలు బెల్లం అమ్మటకు 20వేల రూపాయలు, లడ్డు పులిహొర ప్రసాదము అమ్మటకు 20,000, పుట్నాలు ప్యాలాలు అమ్ముకొనుటకు 10,000లు, తల్లి ఆరాధన కోళ్ల అమ్మకానికి 20,000, కొబ్బరి ముక్కలు ప్రోగు చేసుకొనుటకు 20,000 గా ధరావత్తు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఆసక్తి కలవారు ప్రతి వేలమునకు వంద రూపాయలు చెల్లించి, షెడ్యూల్ ఖరీదు చేయాలని, ఈవో శంకర్ సూచించారు. ఆసక్తి గలవారు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఆర్జీ-2 డివిజన్‌లో 137వ సింగరేణి డే వేడుకలు

**యైటింక్లయిన్ కాలనీ డిసెంబర్ 23 (జనంసాక్షి) :**
సింగరేణి సంస్థ ఆర్జీ-2 డివిజన్‌లో 137వ సింగరేణి ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన 137వ సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ఆర్జీ-2 జీఎం బండి.వెంకటయ్య ముఖ్య అతిథిగా హాజరై సింగరేణి జండా ఎగురవేసి వేడుకను ప్రారంభించారు. ఈ సందర్భంగా జియం మాట్లాడుతు 137వ సం. రాల చరిత్ర గల సింగరేణి పుట్టిన ప్రస్తానం నుండి నేటి వరకు ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని నిర్ధేశించిన ఉత్పత్తి లక్ష్యాలను రక్షణతో సాధిస్తు గత 27 సం. లుగా లాభాల బాటలో పయనిస్తు దక్షిణ భారతావని పరిశ్రమలకు దిక్సూచిగా, ఆదర్శంగా నిలుస్తుందన్నారు. గడిచిన గడ్డు పరిస్థితులను అధికారులు, కార్మికులు సమిష్టిగా ఎదుర్కొని పనిచేయడం వలనే సంస్థ నిలదొక్కుకుందన్నారు. మన రాష్ట్రంలోనే కాక ఒరిస్సా లో నైనీ బ్లాక్ ప్రారంభించందన్నారు. ఇదే ఒరవడితో సంస్థ మరో వందేళ్ళకు పైగా నిలదొక్కుకోవాలనే లక్ష్యంతో మారుతున్న కాలంతోపాటు బొగ్గు ఉత్పత్తి ఒక్కటే కాక ఒకవైపు సోలార్, విద్యుత్ పరిశ్రమలు నెలకొల్పుతునే మరోవైపు ఖనిజ నిక్షేపాల వెలికితీత, ఇంధనాల సరఫరా మొ. లగు వాటి వైపు దృష్టి సారించిందన్నారు. శతవసంతాల చరిత్ర గల సింగరేణిలో మనందరం పనిచేయడం అదృష్టంగా, గర్వకారణంగా భావిస్తున్నామన్నారు. ఇంత మంచి కంపెనీ మరెక్కడ లేదన్నారు. సంస్థ ఉద్యోగులందరికి ఉచిత వైద్యం, నివాస గృహం, ఉచిత విద్యుత్ సౌకర్యాలే కాకుండా మానసిక ఉల్లాసానికి మహిళలకు ఆటలపోటీలు, వెల్ బేబీ షో లాంటి కార్యక్రమాలెన్నో చేపడుతుందన్నారు. ఆనంతరం ఉత్తమ ఉద్యోగులను ఘనంగా సన్మానించి, ఆటల పోటీలలో, వెల్ బేబీ షో పాల్గోన్నవారికి బహుమతులు అందజేశారు. చిన్నారులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో ఎస్ఓటుజిఎం మాలోత్ రాముడు, సేవా అధ్యక్షురాలు బండి వనజవెంకటయ్య, అధికార ప్రతినిధి పీ. అరవింద్ రావు, అధికారుల సంఘం ప్రెసిడెంట్ పెద్ది నరసింహులు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సంతోష్ కుమార్, అధికారులు వెంకటేశ్వర్లు, జే. సునీత, షరీఫ్ మహ్మద్, అశ్విని, శిరీష హిమవర్ష, నలివెల్లి వేణుగోపాల్, సంక్షేమ అధికారి అజీజ్ తదితరులు పాల్గొన్నారు.